వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టికలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 శ్రీకాంత్
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 45 విశాఖపట్నం, 22 నవంబరు 2022 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

పొంచివున్న ఆర్థికమాంద్యం

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడిన పరిస్థితులు కనిపిస్తోన్నాయి. మల్టినేషనల్ కంపెనీలన్నీ ఖర్చును తగ్గించుకునే దిశగా చర్యలు తీసుకుంటోన్నాయి. ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను చేపట్టాయి. టాప్ మైక్రోబ్లాగింగ్ ప్లాట్ ఫామ్ ట్విట్టర్, సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా సహా పలు బహుళజాతి కంపెనీలు ముందుజాగ్రత్త పడుతోన్నాయి. ఆర్థిక మాంద్య పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి ఉంటుందనే విషయం మీద మల్లగుల్లాలు పడుతోన్నాయి.

ఆర్థిక మాంద్యం ఏర్పడితే.. ఒక్కసారి మాంద్యం తరహా పరిస్థితులు ఏర్పడితే- ఆర్థిక వ్యవస్థ తీవ్ర ప్రభావానికి లోనవుతుంది. ఒడిదుడుకులకు గురవుతుంది. అప్పటివరకు సజావుగా సాగుతున్న లావాదేవీలన్నీ కుంటు పడతాయి. ఈ పరిణామాలు నిరుద్యోగాన్ని పెంచడం తప్పదనే ఆందోళన సర్వత్రా వ్యక్తమౌతోంది. ఇప్పటికే ట్విట్టర్ సగం వరకు ఉద్యోగుల సంఖ్యను నగానికి తగ్గించుకుంది. ఉన్న వారికి కూడా కఠిన పని వాతావరణాన్ని కల్పించింది. అందులో పని చేస్తోన్న ఉద్యోగులకు ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ హెచ్చరికలను కూడా జారీ చేశారు.

కఠిన నిర్ణయాలు.. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటాలోనూ ఇదే తరహా పరిస్థితులు ఏర్పడ్డాయి. తమ సంస్థలో పని చేస్తోన్న ఉద్యోగుల్లో 13 శాతం మందిని తొలగించేలా చర్యలు తీసుకుంటోంది కంపెనీ. అక్కడితో ఆగట్లేదది. కొన్ని మల్టీ నేషనల్ కంపెనీలు సైతం అదే దారిలో సాగుతోన్నాయి. ఖర్చు తగ్గించుకోవడానికి ప్రాధాన్యతను ఇస్తోన్నాయి. ఇందులో భాగంగా కఠిన నిర్ణయాలను తీసుకోవడానికి వెనుకాడట్లేదు.

కేంద్రంపై దృష్టి.. ఈ పరిణామాల నేపథ్యంలో- ప్రస్తుతం అందరి దృష్టి కూడా కేంద్ర ప్రభుత్వంపై నిలించింది. ఆర్థిక మాంద్య పరిస్థితులే గనక ముంచుకొస్తే కేంద్రం ఎలాంటి చర్యలను తీసుకుంటుందనేది చర్చనీయాంశమౌతోంది. గతంలో యూపీఏ హయాంలో అప్పటి ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చేపట్టిన చర్యలు, సంస్కరణ వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడినప్పటికీ.. భారత్‌పై దాని ప్రభావం పెద్దగా పడలేదు. బ్యాంకింగ్ వ్యవస్థ బలంగా ఉండటం వల్ల అప్పటి మాంద్యాన్ని అధిగమించగలిగింది దేశం.

ఎలాంటి చర్యలుంటాయి.. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం మాంద్యం తరహా పరిస్థితులను ఎలా అధిగమిస్తుందనేది ఉత్కంఠను రేపుతోంది. క్రయ విక్రయాలు తగ్గితే కేంద్ర ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రాబడి బీభత్సి ఆదాయం తగ్గుతుంది. లోటు బడ్జెట్ మరింత పెరుగుతుంది. దీనితో కేంద్రం మళ్లీ అప్పుల మీద ఆధార పడాల్సిన పరిస్థితి తలెత్తవచ్చు. ఈ భారాన్ని కొంతమేరకైనా తగ్గించుకోవడంలో భాగంగా సంక్షేమ పథకాల్లో కోత పెట్టే అవకాశాలు లేకపోలేదు.

బడ్జెట్ ప్రతిపాదన కోసం.. మరో మూడు నెలల్లో 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట ప్రతిపాదనలను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది ఎన్డీఏ ప్రభుత్వానికి. దీనిపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్- తన బడ్జెట్ కసరత్తును మొదలు పెట్టేశారు కూడా. ఈ ఉదయం ఆమె దేశ రాజధానిలో తొలి ప్రీ బడ్జెట్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పారిశ్రామికవేత్తలు, వాణిజ్య సంఘాల ప్రతినిధులు, వాతావరణ మార్పు రంగానికి చెందిన నిపుణులు, ఇతర స్టేక్ హోల్డర్లు దీనికి హాజరయ్యారు.

ప్రాధాన్యతాంశాలపై.. బడ్జెట్ ప్రతిపాదనల రూపకల్పనలో ఇవ్వాల్సిన ప్రాధాన్యతాంశాల గురించి నిర్మల సీతారామన్ వారితో చర్చిస్తోన్నారు. సీతారామన్‌తో పాటు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రులు పంకజ్ చౌదరి, భగవత్ కిషన్‌రావ్ కరడ్ ఈ భేటీకి హాజరయ్యారు. ఆర్థిక శాఖ జాయింట్ కార్యదర్శి టీవీ సోమనాథన్, ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఇతర శాఖల కార్యదర్శులు, ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ ఇందులో పాల్గొన్నారు.

కొనసాగనున్న సంప్రదింపులు.. ఈ భేటీ కొనసాగనుంది. మంగళవారం కూడా నిర్మల సీతారామన్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, ప్రాసెసింగ్ పరిశ్రమల పెద్దలతో భేటీ కానున్నారు. ఫైనాన్స్ సెక్టార్, క్యాపిటల్ మార్కెట్ ప్రతినిధులతోనూ ఆమె సమావేశమౌతారు. 24వ తేదీన సర్వీస్ సెక్టార్, వాణిజ్య సంస్థల ప్రతినిధులు, ఆరోగ్యం, విద్య, నీరు, పారిశుధ్యం సహా ఇతర సామాజిక రంగానికి చెందిన నిపుణులను కూడా కలుస్తారు. 28వ తేదీన బ్రేడ్ యూనియన్ ప్రతినిధులను కలుసుకుంటారు.

నర్మదాను అడ్డుకున్నవారిని శిక్షించండి

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో సామాజిక కార్యకర్త మేధా పాట్కర్ పాల్గొనడాన్ని బీజేపీ గుజరాత్ ఎన్నికల్లో తమకు అనుకూలంగా మార్చుకుంటోంది. గుజరాత్ లో బీజేపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ప్రధాని మోదీ.. నర్మదా డ్యామ్ ను అడ్డుకున్న వారిని శిక్షించాలని ఓటర్లను పిలుపునిచ్చారు.

భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో మేధా పాట్కర్ సమావేశం కావడాన్ని మోదీ ఈ మధ్య వరుసగా తప్పుబడుతున్నారు. గతంలో గుజరాత్ లో నర్మదా డ్యామ్ నిర్మాణానికి వ్యతిరేకంగా మేధా పాట్కర్ పలు ఉద్యమాలు చేశారు. నర్మదా డ్యామ్ నిర్మాణం కారణంగా భారీ ఎత్తున ప్రజలు నిర్వాసితులవుతారని నినదించారు. దీంతో మేధా పాట్కర్ పేరు చెబితేనే బీజేపీ మండిపడుతుంటుంది. అలాంటి మేధా పాట్కర్ ఇప్పుడు రాహుల్ గాంధీతో భేటీ కావడంపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గుజరాత్ ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 1న ఓటింగ్ జరిగే సురేంద్రనగర్‌లో జరిగిన బహిరంగ ర్యాలీని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.

(మిగతా 2లో)

కేటాయించిన "టిడ్కో" గృహాలలో తక్షణమే చేరండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లబ్ధిదారులకు కేటాయించిన "టిడ్కో" గృహాలలో తక్షణమే చేరాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు సోమవారం తెలియజేశారు. ఈ మేరకు కమిషనర్ కు "స్పందన"లో కొంతమంది లబ్ధిదారులు పెట్టుకున్న అర్జీల మేరకు ఆయన ఫేజ్-1లో నిర్మించిన గృహాలు అన్ని నదుపాయాలతో పాటు రిజిస్ట్రేషన్, "బ్యాంకు లోను" పూర్తయిన లబ్ధిదారులందరూ వారివారికి కేటాయించిన గృహాలను స్వాధీనం చేసుకొని నివాసం ఉండాలని ఆదేశించారు. ఇంకనూ ఏమైనా మౌళిక సదుపాయాలను కల్పించవలసిన యెడల వాటిని స్థానిక అధికారుల సహకారంతో ఆ పనులను పూర్తిచేసుకుని నివాసం ఉండాలన్నారు. అలాగే అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా ఫేజ్-1 లో నిర్మించిన "టిడ్కో" గృహాలకు అన్ని నదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు ఎటువంటి ఆసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.

వైజాగ్ నుండి విజయవాడకు వందే భారత్ ఎక్స్ ప్రెస్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైజాగ్ నుంచి విజయవాడకు 'హైస్పీడ్ 'వందే భారత్ ఎక్స్‌ప్రెస్'ను నడపాలని భారతీయ రైల్వే యోచిస్తోంది. ఈ రైలు జన్మభూమి ఎక్స్‌ప్రెస్ తరహాలో పగటిపూట నడిచే అవకాశం ఉంది. ప్రస్తుతం హైదరాబాద్- విశాఖ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం 12 నుంచి 14 గంటలు ఉండగా.. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులోకి వస్తే ఈ సమయం 8 గంటలకు తగ్గనుంది.

మొదటగా ఈ రైలు విశాఖపట్నం నుండి విజయవాడ వరకు నడపబడుతుంది. ఆ తరువాత సికింద్రాబాద్ వరకు పొడిగించబడుతుంది. భారతీయ రైల్వేలు ప్రారంభ తేదీని ఇంకా ప్రకటించలేదు. విశాఖపట్నం-సికింద్రాబాద్ మార్గంలో ఇది ఆరో రైలు. కొద్ది రోజుల క్రితం చెన్నై-మైసూర్ మధ్య రైలు సర్వీసును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.

వైజాగ్-సికింద్రాబాద్ మధ్య 'వందే భారత్' రైళ్లు నడపనున్నట్లు దక్షిణ-మధ్య రైల్వే (SCR) తెలిపింది. ప్రస్తుతం ఒక ర్యాక్ మాత్రమే అందుబాటులో ఉంది. కాబట్టి రైలు మొదట విశాఖపట్నం నుండి విజయవాడ వరకు నడపబడుతుంది. ఆ తరువాత సికింద్రాబాద్ వరకు పొడిగించబడుతుంది. వైజాగ్-విజయవాడ నుంచి తిరుగు ప్రయాణంలో ఉండే రైలు ట్రావెల్ నాలుగు గంటలకు తగ్గించబడుతుంది.

విశాఖపట్నంలో ట్రాక్‌పై త్వరలో ట్రయల్ రన్ ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

వందేభారత్ రైలు సర్వీసులను తిరుపతి వరకు పొడిగించే అవకాశాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. సికింద్రాబాద్-తిరుపతి నుంచి రైలు నడపినట్లయితే.. విజయవాడ నుండి ప్రయాణికుల రద్దీ, సమయం తగ్గుతుంది.

వందే భారత్ రైళ్ల ప్రస్తుతం న్యూఢిల్లీ-వారణాసి, న్యూఢిల్లీ-కత్రా, ముంబై సెంట్రల్-గాంధీనగర్, న్యూఢిల్లీ-అంబ్ అందౌరా మరియు MGR చెన్నై సెంట్రల్-మైసూరు మార్గాల్లో నడుస్తున్నాయి.

ప్రత్యేకతలు: ఇది ఏసీ రైలు. 16 కోచ్‌లలో 1,128 సీట్లు అందుబాటులో ఉంటాయి.

వేగాన్ని పెంచేందుకు మరియు తగ్గించేందుకు అత్యాధునిక బ్రేకింగ్ సిస్టమ్ ఈ రైలు సొంతం. వందే భారత్ రైళ్లు 0-100 కి.మీ వేగాన్ని 52 సెకన్లలో అందుకోగలవు, గరిష్ట వేగం 180 కి.మీ. అన్ని కోచ్‌లలో ఆటోమేటిక్ డోర్లు, GPS ఆధారిత ఆడియో-విజువల్ పాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌లు, మరియు దివ్యాంగుల కొరకు మెరుగైన సౌకర్యాలు ఉంటాయి. వినోద ప్రయోజనాల కోసం బోర్డులో హాట్‌స్పాట్ వైఫై. ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లో తిరిగే కుర్చీలు ఉంటాయి. బయో-వాక్యూమ్ మోడల్ టాయిలెట్లు పాంట్రీ సౌకర్యం భోజనం, పానీయాలను అందిస్తుంది.

జీవీఎంసీ ఆదాయానికి గండి

వార్డ్ సచివాలయ టౌన్ ప్లానింగ్ సారు జేబులు నింపుకుంటున్నారా...?

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ కి రావలసిన లక్షల రూపాయల ఆదాయానికి సిబ్బంది గండి కొడుతున్నారు. కేవలం తమ జేబులో నిండితే చాలనుకుంటున్న సిబ్బంది తీరులో జీవీఎంసీ ప్రతినెల లక్షల రూపాయల్లో ఆదాయం కోల్పోతుంది. ప్రత్యేకించి గాజువాక జోనల్ పరిధిలో అనుమతులు లేని నిర్మాణాలు కుప్పల తెబ్బులుగా వెలుస్తున్నాయి. తాజాగా లంకెలపాలెం కోడల నుంచి పరవాడ వెళ్లే వంతెన కు సమీపంలో కొంతమంది అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తుండడం... దీనికి దిగువ స్థాయి సిబ్బంది పత్తాను పలకడం వెలుగులోకి వచ్చింది. టౌన్ ప్లానింగ్ సిబ్బంది కొంతమంది ముడుపులు తీసుకొని వీరికి అనధికారికంగా అనుమతులు ఇచ్చినట్లు స్పష్టంగా తెలుస్తుంది. సచివాలయ టౌన్ ప్లానింగ్ ..సారు ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారని సమాచారం. ఇలా ఎక్కడైనా నరే అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టాలనుకునే వారు ఎవరైనా నరే ఈ సారు గారిని కలిస్తే చాలు పనైపోతుందట. అంతగా ఈ ప్రాంతంలోని వారికి సార్ గారితో పరిచయం ఏర్పడితే చాలు... జీవీఎంసీకి ఒక్క రూపాయి కూడా చెల్లించనవసరం లేదని దరఖాస్తులు చేసుకోవలసిన పనిలేదని ధైర్యం చెబుతూ తమకు మాత్రం ఎంత మొత్తం ఇవ్వాల్సిందేనని ముందు గుండా బేరాలు పెడతారు. కార్యాలయ సెలవు దినమున కట్టడం పూర్తి చేసుకోండి అని సలహా ఇస్తారట..

అనంతరం (మిగతా 2లో)

కమనీయం అప్పన్న కల్యాణం

సింహాచలం, (విశాఖ సమాచారమ్): శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం సోమవారం నేత్రపర్వంగా సాగింది. అర్థిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్ఠింపజేశారు. పాల్గొన్న భక్తులు, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

స్పందన అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిటిషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. రీఓపెన్ పిటిషన్లు ఎందుకు వస్తున్నాయో చూసుకొని ,పరిష్కారంలో ఎటువంటి అశ్రద్ధ వహించరాదన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 8 ప్రాధాన్యత గల SDG (Sustainable Development Goals) సూచికలైన విద్య, తల్లి బిడ్డల సంక్షేమం , ఆరోగ్యం తదితర అంశాలపై ప్రగతిని మండల అభివృద్ధి అధికారులు మరియు మున్సిపల్ జోనల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు అభివృద్ధి పై పరిశీలన చేసి సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఇంటింటికీ హౌస్ హోల్డ్ సర్వే నిర్వహించి డేటాను సేకరించడం కోసం ప్రభుత్వం GSWS విభాగాన్ని నియమించిందన్నారు. వాలంటీర్లు సర్వే పూర్తి చేసిన తరువాత నిర్దేశించిన యాప్ లో డేటాను అపలోడ్ చేయాలన్నారు.

ఈ నెల 26వ తేదిన ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జనరల్ బాడీ మీటింగ్ ఉన్నందున, అధికారులందరూ తప్పని సరిగా హాజరు కావాలని జిల్లా పరిషత్ సి.ఈ.ఓ ప్రేరామమూర్తి కోరారు.

అనంతరం జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్

(మిగతా 2లో)

నరసాపురం చరిత్రలో భారీ అభివృద్ధి

పశ్చిమగోదావరి జిల్లా: నరసాపురంలో ఒకేసారి ఇన్ని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఎన్నడూ జరగలేదని, దేవుడి దయతో నర్సాపురంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రూ.3,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశామని సీఎం అన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ, ఒకేరోజు ఇన్ని ప్రారంభోత్సవాలు చేయడం నర్సాపురం చరిత్రలో ఇదే మొదటిసారి అని సీఎం జగన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆక్వా యూనివర్సిటీకి శంకుస్థాపన చేశాం. నరసాపురం ఆక్వా రంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని సీఎం అన్నారు.

"నర్సాపురం రూపురేఖలు మార్చేందుకు మన ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఫిషరీస్ యూనివర్సిటీతో నర్సాపురం రూపురేఖలు మారతాయి. ఆక్వారంగం నర్సాపురానికి ఎంత ప్రధానమైందో తెలుసు. ఫిషరీస్ వర్సిటీలు తమిళనాడు, కేరళలో మాత్రమే ఉన్నాయి. ఆక్వా కల్చర్ సుస్థిర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. దేశంలో 3వ ఫిషరీస్ యూనివర్సిటీ ఏపీలో రాబోతుంది. రూ.332 కోట్ల వ్యయంతో ఫిషరీస్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం జగన్ అన్నారు.

"ముమ్మిడివరంలో వేట

(మిగతా 2లో)

ప్రపంచ రహదారి ప్రమాద బాధితుల గుర్తింపు దినోత్సవం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఐక్యరాజ్యసమితి, ప్రపంచవ్యాప్తంగా నవంబర్ నెల మూడో ఆదివారంను రహదారి ప్రమాద బాధితుల గుర్తింపు దినముగా ప్రకటించింది. మన రాష్ట్రం నందు, ఈ కార్యక్రమమును పోలీస్ శాఖ నిర్వహించుచున్నది.

ఈరోజు ఈ కార్యక్రమంలో భాగంగా, కాకినాడ జిల్లా ఎస్పి ఎం. రవీంద్రనాథ్ బాబు, IPS. జిల్లా పోలీస్ కార్యాలయం నందలి సమావేశ మందిరంలో, పోలీస్ అధికారులు, రహదారి ప్రమాద బాధితుల కుటుంబ సభ్యులు, డ్రైవర్లు, రహదారి బాధితులకు సేవలు అందించిన డాక్టర్లు, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు, స్కూల్ హెడ్మాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేసినారు.

బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకొని, వారికి ఆర్థిక సహకారము, పళ్లు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దేశంలో సుమారు ఒక లక్ష 55 వేలమంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, వారిలో 33 శాతం మంది 25 సంవత్సరాలు లోపు యువకులు ఉంటున్నట్లు తెలిపారు.

ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే దగ్గరలో ఉన్నవారు గానీ లేదా ఆ మార్గంలో ప్రయాణించుచున్నవారుగాని ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకొని గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లినట్లయితే మరణాల శాతం తగ్గే అవకాశం కలదు.

ఆ విధంగా ప్రమాదంలో ఉన్న వారిని రక్షించి, ప్రధమ చికిత్స చేసి, దగ్గరలోని ఆసుపత్రిలోనికి చేర్చి వారి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం తగిన విధంగా అభినందిస్తుంది.

అదేవిధంగా వారు ఇష్టం లేకుంటే కోర్టులకు వచ్చి సాక్ష్యం కూడా ఇవ్వనవసరం లేదు.

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణం చికిత్స చేసిన వైద్యులకు కూడా ప్రభుత్వం తగిన విధంగా గుర్తించడం జరుగుతుంది. అదేవిధంగా గాయపడిన వారికి విధిగా ప్రధమ చికిత్స, వైద్యం చేయటం డాక్టర్ల ప్రాథమిక బాధ్యత.

రోడ్డు ప్రమాదంలో చాలా భాగం మానవ తప్పిదాలవల్లే జరుగుచున్నవి, చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వలన, ట్రాఫిక్ రూల్స్ పాటించడం వలన పెద్ద పెద్ద ప్రమాదాలను తగ్గించవచ్చును.

ఒకరు చేసిన తప్పిదాల వలన రోడ్డు ప్రమాదాల్లో తప్పు చేయని మరొకరు బాధపడవలసి వస్తుంది.

తల్లితండ్రులు తమ పిల్లలకు మోటార్ సైకిల్స్ ఇచ్చేటప్పుడు వారికి డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ఇచ్చి, జాగ్రత్తలు చెప్పి మోటర్ సైకిల్ ఇవ్వాలి.

కార్లు నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి, అతివేగంగా నడపరాదు.

పరిమితికి మించి వాహనాలు లో మనుషులను ఎక్కించుకోవడం వలన కూడా ప్రమాదాలు ఎక్కువ జరుగుచున్నవి.

మద్యం తాగి, వేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుచున్నవి.

ప్రతి వ్యక్తి, తనకు, తన వాహనానికి విధిగా ఇన్సూరెన్స్ చేసుకోవాలి. దీనివలన ప్రమాదం జరిగిన వ్యక్తులు తిరిగిరానిపుటికీ, ఆర్థిక సాయం పొందవచ్చును.

వాహన యజమాని లైసెన్స్ లేని వ్యక్తికి తన వాహనాన్ని ఇచ్చినట్లయితే, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆ లైసెన్సు లేని వ్యక్తితో పాటు వాహన యజమాని కూడా సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యుడవుతారు.

రహదారి భద్రతా నియమాలు పాటించడం తోనే ప్రమాదాలను నియంత్రించ వచ్చునన్నారు.

ప్రమాదాల్లో గాయపడిన వారిని రక్షించేందుకు స్థానికులు ముందుకు రావాలన్నారు. అటువంటి వ్యక్తులను కోర్టులకు, పోలీసు స్టేషనుకు పిలిచి, వేధింపులకు గురి చేస్తారన్న అపోహలు వద్దన్నారు.

గౌరవ కోర్టులు, ప్రభుత్వం, పోలీసుశాఖ ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించే వారిని, రక్షించే వారిని, వైద్యం అందించే వారిని గౌరవిస్తుందన్నారు.

రహదారి భద్రత ను పాటించి ప్రమాదాల నియంత్రణకు సహకరించిన ఆటో, లారీ, ఆర్టీసి డ్రైవర్లు అభినందనీయులన్నారు.

ప్రమాదాల్లో అర్థంతరంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల్లో జీవనం అగమ్యగోచరమని, అటువంటి కుటుంబాలకు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలన్నారు.

కుటుంబ పెద్దను కోల్పోయి, వారు పడిన బాధలు వేరెవరూ పడకూడదని ప్రతీ ఒక్కరూ కొరుకోవాలన్నారు.

ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలని ప్రజలను ఎస్పీ గారు కోరారు.

కాకినాడ జిల్లాలో ప్రమాదాలు జరగకుండా చూడటానికి గాను పోలీస్ శాఖ ప్రతిరోజు "నో యాక్సిడెంట్ డే" పాటిస్తూ ఉదయం, సాయంత్రం ముఖ్య సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్నారని తెలిపినారు.

నిరంతరం రోడ్ సేఫ్టీ వాహనాల ద్వారా హైవేల మీద ముఖ్య రహదారుల మీద, నిరంతర గస్తీ పెట్టి, పగలు, రాత్రి ఎక్కువ వాహనాలు నిలపకుండా, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న "బ్లాక్ స్పాట్స్" వద్ద గస్తిపెట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాము.

రాత్రులందు స్పీడ్ వాష్ అండ్ గో అనే కార్యక్రమం ద్వారా హైవేలపై డ్రైవర్లకు మొహం కడుక్కునే విధంగా సీటిని అందజేసి వారికి ప్రమాదాలు జరగకుండా చూస్తున్నాము.

పై చర్యలు తీసుకోవడం ద్వారా, విద్యార్థిని, విద్యార్థులకు, డ్రైవర్లకు ఎప్పటికప్పుడు రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా కాకినాడ జిల్లా నందు ప్రమాదాలు తగ్గించి, ప్రజలకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపినారు.

వరల్డ్ రిమంబరెన్స్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ గారు, ప్రమాదాల నియంత్రణకు తమవంతు సహకారాన్ని అందించిన డ్రైవర్లు, క్షతగాత్రులకు సహాయపడే ప్రజలు, వైద్యం అందించే వైద్యులు, రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించేందుకు కృషి చేసిన వారిని, సన్మానించి, అభినందించారు.

ఎం. నాగేశ్వరరావు, ఆర్టిసి డ్రైవర్ గా కాకినాడ డిపో నందు పనిచేయుచున్నారు, ప్రమాదంలో తనకు గాయాలైనప్పటికీ, పెద్ద ప్రమాదం నుండి బస్సులో ప్రయాణిస్తున్న వారిని రక్షించడం జరిగింది.

శ్రీ రేపల్లె షణ్ముఖ శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా కాకినాడ నందు పని చేయుచున్నారు, వీరు సుమారు 2,000 మంది విద్యార్థిని, విద్యార్థులకు మరియు అనేక వందల మంది డ్రైవర్లకు రహదారి ప్రమాదాలు మీద అవగాహన కల్పించారు.

డాక్టర్ శ్రీ నందీప్ చక్ర, MD., కాకినాడ, వీరు అనేక మంది రోడ్డు ప్రమాద బాధితులకు ప్రధమ చికిత్స, వైద్యం చేసి వారి ప్రాణాలు రక్షించినారు.

జె సుబ్బలక్ష్మి, కాకినాడ సాలిపేట నందలి మున్సిపల్ హైస్కూల్ నందు హెడ్మాస్టర్ గా పని చేయుచున్నరు, వీరు విద్యార్థినులకు రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించి, ఉదయం సాయంత్రం సిబ్బందితో పాటసాల ముందు ట్రాఫిక్కును నియంత్రిస్తూ ఉంటారు.

గొల్లు ప్రోలు పోలీస్ స్టేషన్ నందు పెసిగా పనిచేయుచున్న ఎస్ ఐ ఎస్ రాఘవ 4 రోడ్డు ప్రమాదాల్లో బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి వైద్యం చేయించారు.

కాకినాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు చెందిన పిసి కేశే మోహన్, Hg శ్రీ ఎస్ కిరణ్ కుమార్ లు ఈ మధ్యకాలంలో కాకినాడ పట్టణంలో రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైన వ్యక్తిని రక్షించి, ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రాణాలు కాపాడినారు.

పై వారందరినీ ఎస్పీ గారు సన్మానించి అభినందనలు తెలియచేసి, జ్ఞాపికలు బహుకరించి, మిరందరూ మరింత సేవా తత్పరతతో పనిచేయాలని ఆకాంక్షించారు.లి

రహదారి ప్రమాదాల్లో మృతి చెందిన, గాయపడిన వారి కుటుంబ సభ్యులు 21 మందికి ఎస్పీ గారు భరోసా కల్పించి, ఆర్థిక సహాయం అందించి, పళ్ళు అందజేసినారు. వారికి ధైర్యం చెప్పి వారి వెనుక ప్రభుత్వం పోలీస్ శాఖ ఉండి వారికి కావలసిన మరియు ప్రభుత్వం నుంచి రావలసిన సహకారం అందిస్తుందని భరోసా కల్పించారు బాధితులకు కావలసిన సహకారాన్ని అందించవలసిందిగా సంబంధిత స్టేషన్ అధికారులను డిఎస్పి లను ఆదేశించారు.లి

ఈ కార్యక్రమంలో బాధితుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులకు ఏ విధంగా ప్రమాదం జరిగినది వివరించినారు, అదేవిధంగా ఆ రహదారి ప్రమాదం వల్ల తమ కుటుంబం ఏ విధంగా చిన్నాభిన్నం అయినది కన్నీటి పర్యంతమై తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటుగా, జిల్లా అదనపు ఎస్పీ శ్రీ పి శ్రీనివాస్, కాకినాడ ఎస్డిపిఓ శ్రీ పదాల మురళీకృష్ణారెడ్డి, పెద్దాపురం ఇన్స్పెక్టర్ డిఎస్పి శ్రీ సుంకర మురళీమోహన్, ట్రాఫిక్ డిఎస్పి ఎం. వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ సిఐ, పట్టణ సీఐలు, రూరల్ సీఐ, ఎస్ఐలు, బాధిత కుటుంబ సభ్యులు, బాధితులు, వైద్యులు డ్రైవర్లు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం మొత్తాన్ని ట్రాఫిక్ డిఎస్పి శ్రీ ఎం. వెంకటేశ్వర రావు మరియు ఐటీ కోర్ అండ్ డి టి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీ నాగేశ్వర్ నాయక్ లు నిర్వహించారు.

పంచాంగం

మంగళవారం 22-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : బ. త్రయోదశి ఉ. 08.47
నక్షత్రం : స్వాతి రా. 11.08
వర్జ్యం : ఉ. 05.12 ల 07.02

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

విశాఖ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2022 లో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి

అరిలోవ, (విశాఖ సమాచారమ్): చినగదిలి, ముడసర్లోవ పార్క్ దగ్గర, గల్ఫ్ రోడ్ ఏరియా గ్రౌండ్ లో ఆర్గనైజర్ నల్ల సోము మాస్టర్ ఏర్పాటు చేసిన డ్రాగన్ మాస్టర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ (సోము డోజో) ఆధ్వర్యంలో విశాఖ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2022 లో ముఖ్య అథితిగా పాల్గొన్న 6వవిశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే & కిక్ బాక్సింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వాసుపల్లి గారిని పూలమాలలు ఇచ్చి, శాలువా తో ఘనంగా సన్మానించిన అనంతరం ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా టోర్నమెంట్ ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమం లో డ్రాగన్ మాస్టర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిలాని నర్సింగ్ యాదవ్, విశాఖ కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు నల్ల సోము, రాంబోకనకరాజు, రాజేష్, కాల్ల అప్పారావు, దుర్గా ప్రసాద్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

నర్మదాను అడ్డుకున్నవారిని శిక్షించండి

మహారాష్ట్రలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో నర్మదా బచావో ఆందోళన నేత మేధా పాట్కర్ చేరడంపై కాంగ్రెస్‌పై మరోసారి విరుచుకుపడ్డారు. ఓటర్లు నర్మదా నిరసనకారులను శిక్షించాలని ఆయన ప్రజల్ని కోరారు.

ఈసారి కూడా మోడీ లేదా భూపేంద్ర (సీఎం భూపేంద్రభాయ్ పటేల్) ఎన్నికల్లో పోటీ చేయడం లేదని కానీ గుజరాత్ ప్రజలు, గుజరాత్ తల్లులు,సోదరిమణులు పోటీ చేస్తున్నారన్నారు. సురేంద్రనగర్ జిల్లాలో నర్మదా గుర్తుకు రావడం సహజమని, ఈ జిల్లాకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది కాబట్టి తాను నర్మదా యోజన కోసం సురేంద్రనగరని చాలాసార్లు సందర్శిస్తాను. అయితే భారతీయులు అధికారం నుంచి తొలగించిన వారి గురించి ఆలోచించాలని, ఆలంటివారు ఇప్పుడు పాదయాత్ర చేస్తున్నారని మోడీ విమర్శించారు.

జీవీఎంసీ ఆదాయానికి గండి

దశలవారీగా ఆ మొత్తాన్ని దశలవారీగా వసూలు చేసుకుని జేబులు నింపు కుంటారు. ఇదంతా ఉన్నతాధికారులకు తెలియదా అంటే వారు క్షేత్రస్థాయిలో పరిశీలనకు రావాలి కదా. వారెవ్వరు రాకుండానే వారికి పెద్ద మొత్తాలు వెళ్తున్నాయని స్థానికుల ఆరోపణ. ఇప్పటికైనా విశాఖ మున్సిపల్ కమిషనర్, సీసీపీ, డిసిపి, ఏసీపీ వంటి అధికారులు చొరవ చూపి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కొరుతున్నారు.

స్పందన అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి

ప్రత్యేక ఓటరు సవరణ-2023 విశాఖపట్నం జిల్లా పోస్టర్ ను ఆవిష్కరించారు.

సోమవారం స్పందన కార్యక్రమంలో 200 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నీరసపురం చరిత్రలో భారీ అభివృద్ధి

కోల్పోయినవారికి అందగా నిలుస్తున్నాం. వేట కోల్పోయిన వారికి రెండో దఫా పరిహారం అందిస్తున్నాం. ఈ ప్రభుత్వం మీది.. మీకు అండగా ఉంటుంది. జగనన్న ప్రభుత్వం అంటే మన ప్రభుత్వం అనుకునేలా పాలన చేస్తున్నాం. ఎన్నికలప్పుడు చెప్పిన హామీలను నెరవేరుస్తున్నాం. నేను ఎన్నాను.. నేను.. ఉన్నాను.. అని చెప్పి హామీని నెరవేరుస్తున్నాం. నర్సాపురంలో దశాబ్దాల కాలంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నాం" అని సీఎం అన్నారు.

ఇంటింటికీ అభివృద్ధి, మనిషి మనిషికీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీల్లోని పేదలకు సంక్షేమ పథకాల్లో భాగంగా రూ.1, 76, 516 కోట్లు అవినీతి లేకుండా నేరుగా జమ చేశామని సీఎం జగన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని, మ్యానిఫెస్టోలో లేని హామీలను కూడా నెరవేరుస్తున్నామన్నారు. గత పాలకుల ఊహకు అందని విధంగా సంక్షేమ పాలన అందిస్తున్నామన్నారు సీఎం జగన్.

ఇండోనేషియాలో భారీ భూకంపం 46 మంది మృతి

జకార్తా: ఇండోనేషియాలో జక్రార్తాలో సోమవారం భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. భారీ ప్రకంపనల ధాటికి పెద్ద సంఖ్యలో భవనాలు నేలకూలగా.. పెద్ద ఎత్తున పగుళ్లు బారాయి. ప్రకంపనలతో 46 మంది ప్రాణాలు కోల్పోగా.. 700 మందికిపైగా గాయపడ్డట్లు సమాచారం. ప్రస్తుతం అందిన సమాచారం మేరకు.. ఒకే ఆసుపత్రిలో 46 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తున్నది. రిక్టర్ స్కేల్‌పై 5.6 తీవ్రతతో జక్రార్తాలో భూకంపం సంభవించిందని జియోఫిజిక్స్ ఏజెన్సీ పేర్కొంది.పశ్చిమ జావాలోని సియాంజూర్‌లో భూమికి పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తించినట్లు తెలిపింది. భారీ ప్రకంపనలతో కార్యాలయాల్లో నుంచి ఉద్యోగులు, ఇండ్ల నుంచి జనం బయటకు పరుగులు పెట్టారు. ఇదిలా ఉండగా.. పశ్చిమ ఇండోనేషియాలో గత శుక్రవారం రాత్రి భారీ భూకంపం సంభవించగా.. భూకంప తీవ్రత 6.9గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అయితే, తీవ్రంగానే ప్రకంపనలు వచ్చినా ఎలాంటి నష్టం జరుగకపోవడం విశేషం కానీ. ఇవాళ 5.6 తీవ్రతతో వచ్చిన భూకంపం ధాటికి భారీగా ఆస్తి, ప్రాణనష్టం సంభవించింది.

చెడు వ్యసనాల బారిన పడ్డవారికి జీవనోపాధి కల్పించాలి

విజయనగరం: మద్యపానం, ఇతర చెడు అలవాట్లకు బానిసలైన వారిని గుర్తించి వారిలో మార్పు తీసుకురావాలని, వారికి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. నాటుసారా తయారీలో భాగస్వామ్యం కావటం, విక్రయించటం, తాగుడికి బానిసలుగా మారిన వారిని గుర్తించి వారిని ప్రత్యామ్నాయ వృత్తుల వైపు మళ్లించాలని సూచించారు. స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం వారు గుర్తించిన వారికి వివిధ విభాగాల ద్వారా ఆర్థిక చేయూత అందించటం ద్వారా జీవనోపాధి కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఏడు మండలాల పరిధిలో నాటుసారా తయారీ, విక్రయం, తాగుడు వంటి వాటి చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో భాగస్వామ్యమైన వారికి జీవనోపాధి కల్పించే విషయమై కలెక్టర్ తన ఛాంబర్లో సోమవారం వివిధ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు.

స్పెషల్ ఎన్ఫోర్స్ మెంటు విభాగం గుర్తించిన 110 మందిలో ఇప్పటికే 88 మందికి వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా రూ.43 లక్షల మేర రుణాలు ఇప్పించి జీవనోపాధి కల్పించామని

డీఆర్డీఏ ఏపీడీ కలెక్టర్ కు ఈ సందర్భంగా వివరించారు. మిగిలిన 22 మందికి త్వరలోనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే పలువురు టెంటు హౌస్, ఆటోలు, నెట్ సెంటర్లు, కొబ్బరి వ్యాపారాలు చేసుకుంటున్నారని, మిగిలిన వారు పశువుల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్నారని వెల్లడించారు.

సమావేశంలో అదనపు ఎస్పీ (ట్రెవీ) రావు, సెబ్ ఏసీ శైలజా రాణి, ఎన్.డి.సి. పద్మావతి, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి గోవిందరావు, మెప్మా పీడీ సుధాకర్, పశు సంవర్ధక శాఖ జేడీ రమణ, టీసీ కార్పొరేషన్ ఈడీ సెంటాడపు, ఏవిల్ డీఎం, డీఆర్డీఏ ఏపీడీ, ఏపీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యులను ప్రశంసించిన కలెక్టర్

విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం లో ప్రజలకు చెరువుగా వైద్యం చేస్తూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ (ఇంటి డాక్టర్ విధానం) జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్న వైద్యులను కలెక్టర్ సూర్య కుమారి స్పందన లో అభినందిస్తూ మెమెంటోలను అందజేశారు. గత రెండు నెలల కాలం లో ఆలయానికి భక్తులు వచ్చారు.ఓం నమ శివాయ నామస్మరణ తో మండలం లో అన్ని శివాలయం లు భక్తులు తాకిడితో పూజలు సేవా కార్యక్రమం లు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం ఆలయానికి వచ్చిన భక్తులకు దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగసుందరంగా అలంకరించారు. వేదమంత్రోచ్చారణల నడుమ ఆలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.యీ కార్యక్రమం లో వైర్మన్ వెంకటేశ్వర్లు,వీనం రామకృష్ణ, గురు భవాని రాంబాబు, నుండి డా. సంతోష్, చల్లపేట నుండి డా సంజయ్ రాజ్ బి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యుల అవార్డు లను అందుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రమణ కుమారి, డి.సి.హెచ్.ఎస్. డా. నాగ భూషణ రావు సూపరింటెండెంట్ డా. పద్మ లీల, తదితరులు పాల్గొన్నారు.

తండోపతండాలుగా లక్ష్మణేశ్వర ఆలయానికి భక్తులు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): ఓం నమ శివాయ నామస్మరణ తో భక్తులు నక్కపల్లి మండలం ఉమాకాగ్రామంలో కొలువైన లక్ష్మణేశ్వర స్వామి ఆలయానికి కార్తీకమాసంవాలుగువ సోమవారం సందర్భంగా భక్తులతో ఆలయ ప్రాంగణమంతా పొటెత్తింది.సుదూర ప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు తెల్లవారుజామున ముదుగంటలనుండి అభిషేకం స్వామి దర్శనం కల్పించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయకమిటీ మరియు సిబ్బంది సౌకర్యాలు కల్పించారు.ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో

అర్చకులు మహేష్ సంతోష్ బుజ్జి హరి డీపీ సన్యాసిరావు గణేష్ పోటో కృష్ణ టైప్ మాస్టర్ గ్రామం లో ని యువత పెద్దలు సేవ చేసి భక్తులు కు అన్ని సదుపాయాలు కల్పించి శివ సేవ చేసుకున్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 22-11-2022

ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానం

పూర్వం ఇద్దరు రాజులు యుద్ధానికి దిగారు. ఓడిన రాజు తన రాజ్యాన్ని వీడి, అడవుల్లోకి పారిపోయాడు. అక్కడే ఆధ్యాత్మిక చింతనతో కాలం గడుపుతున్నాడు. గెలిచిన రాజు ఆ ఉత్సాహంతో యజ్ఞం తలపెట్టాడు. అనుకోకుండా, అక్కడ యాగధేనువు మరణించింది. అది అశుభ సూచన. యజ్ఞాన్ని ఎలా పూర్తిచేయాలో తెలియక ఆ రాజు తికమక పడ్డాడు. నగర పురోహితుల్ని సంప్రతిస్తే- ఆ ధర్మసూక్ష్మం తెలిసినవాడు ఓడిపోయిన రాజేనని తేలింది. ధర్మసంకటం నుంచి గట్టెక్కించగలవాడు ఆయనేనని నిశ్చయమైంది !

గెలిచిన రాజు ఏమాత్రం సందేహించకుండా ఓడిన రాజు వద్దకు వెళ్లి, యజ్ఞాన్ని పరిపూర్తి చేయాలని అర్థించాడు. ఆయనా ఏ శషభిషలకూ తావు లేకుండా ధర్మనిర్ణయం కోసం ముందుకొచ్చాడు. శత్రువుకు సహకరించాడు.

ఆ ఇద్దరు రాజులూ ఆర్షధర్మ నిర్వహణ విషయంలో అహంకారాల్ని త్యజించారు. వారి కథే- శ్రీకృష్ణదేవరాయల 'అముక్తమాల్యద'లోని 'ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానం' సారాంశం. సమాజం అనే ధర్మసౌధం పటిష్ఠంగా నిలిచేందుకు భారతీయ ప్రాచీన సాహిత్యం ఎంతగా తోడ్పడిందో, ఈ ఉదాహరణ చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఈ కథలో ఓడిన రాజు ఖాండిక్యుడు గెలిచినవాడు కేశిధ్వజుడు. కథ చివర గొప్ప మలుపు ఒకటుంది.

తన యజ్ఞ సంపూర్తికి సహకరించిన ఖాండిక్యుడికి గురుదక్షిణగా ఏది కావాలన్నా ఇస్తానని కేశిధ్వజుడు ప్రకటిస్తాడు. అది సంప్రదాయం. లిఖిడిన రాజుకు ఓర్మి ఎంత ప్రధానమో- గెలిచిన రాజుకు సంయమనం, ధర్మ సంప్రదాయ పరిరక్షణ అంతే అవసరం. ఈ అవకాశాన్ని చేజిక్కించుకున్న ఖాండిక్యుడు తాను కోల్పోయిన రాజ్యం తిరిగి గురుదక్షిణగా కావాలన్నా ఇచ్చేయడానికి కేశిధ్వజుడు సిద్ధపడతాడు. ఇక్కడే ఓ చిత్రం చోటుచేసుకుంటుంది. రాజ్యసంపద అయాచితంగా వచ్చిపడుతున్నా ఖాండిక్యుడు కాదంటాడు ! తనకు బ్రహ్మజ్ఞానాన్ని బోధించాలని, అదే కేశిధ్వజుడి నుంచి తాను కోరుకునే గురుదక్షిణ అని ప్రకటిస్తాడు.

ఖాండిక్యుడి నిర్ణయం కేశిధ్వజుల్ని విస్మయానికి గురిచేస్తుంది. ఆయన ఆలోచన ఏమిటో తెలుసుకోవాలని అనిపిస్తుంది. అప్పుడు ఖాండిక్యుడు అంటాడు- 'రాజ్యభోగాలు కేవలం భౌతిక సంపదలు. వాటిని కష్టంతో, శారీరక శ్రమతో సాధించుకోవాలి. అంతేగాని, అవి అయాచితంగా లభించాలని కోరుకోకూడదు. కష్టపడి సాధిస్తేనే, వాటి విలువ తెలుస్తుంది. నా కంటే బలవంతుడి చేతిలో ఓడిపోయాను. అందులో సిగ్గు పడాల్సింది ఏముంటుంది ? తిరిగి పుంజుకొని ధర్మమార్గంలో, క్షాత్రంతో నా రాజ్యాన్ని నేను తిరిగి చేజిక్కించుకోవాలి. అది ఒప్పుతుంది గాని, దొడ్డిదారిన పొందితే పాపమవుతుంది' అని బదులిస్తాడు ఖాండిక్యుడు !

ఇలాంటి కథల్ని పిల్లలకు పాఠ్యాంశాలుగా నిర్ణయిస్తే, వారి బాల్యాన్ని అవి ధార్మిక పథంలోకి నడిపిస్తాయి. వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయి. ఉచితాల కోసం తాపత్రయపడకుండా ఆపుతాయి. ఉచితానుచిత జ్ఞానాన్ని వారికి అలవరుస్తాయి.

అముక్తమాల్యదలోని ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానం- ఆ కావ్యానికి గుండెకాయ వంటిదని ప్రశస్తి రావడానికి ముఖ్య కారణాలేమిటి ? ఆ కథలోని ధార్మిక నేపథ్యం, ప్రబోధ గుణం. గెలుపు ఓటముల విషయంలో, కర్తవ్య నిర్వహణలో, అయాచిత అవకాశాల తిరస్కరణలో ప్రతిఫలించిన ధర్మస్వరూపమే- భారతీయతకు వన్నెలద్దుతూ వచ్చింది.

లోకంలో ఇలాంటి కథలు ఒళ్ళు మరిపించడమే కాదు, కళ్ళు తెరుచుకొనేలా చేస్తాయి. దీనికి మన ప్రాచీన సాహిత్యమే గొప్ప ఆదరువు.

ప్లాస్టిక్‌ను పారవేయకండి : మాచేతికి ఇవ్వండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్లాస్టిక్ ఫర్ చేంజ్ వారి ఆధ్వర్యంలో బీచ్ క్లీనప్ డ్రైవ్ కార్యక్రమం ను ఆర్కే బీచ్ లో నిర్వహించడం జరిగింది. ""ప్లాస్టిక్ ఫర్ చేంజ్ ""స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు నిర్వహించిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థకు అధ్యక్షులు డాక్టర్ శంకర్ రమణమూర్తికి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు విద్యార్థుల తరపున చిరు సత్కారం చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులను ఆర్గనైజేషన్ ప్రతినిధులను ఉద్దేశించి డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి విద్యార్థి యువత తమ వంతు కృషి చేయాలని, పర్యావరణానికి ముప్పు ఏర్పడితే ప్రపంచ మానవాళికి ముప్పు ఏర్పడుతుందని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ఆర్గనైజేషన్ ప్రతినిధులతో కలిసి బీచ్‌ను శుభ్ర పరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్లాస్టిక్ ఫర్ చేంజ్ యొక్క ఉద్దేశాన్ని ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్ సత్యవేణి తెలియజేస్తూ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ను రీసైక్లింగ్ చేస్తూ ప్రపంచ బ్రాండ్లు కలిగిన కంపెనీలు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన ప్లాస్టిక్ ను సమాజానికి అందించుటలో పి ఎఫ్ సి సహకరిస్తుందని తెలియజేయడమైనది.

ఈ కార్యక్రమంలో భాగంగా సముద్ర తీర ప్రాంతాలలో ఉన్నటువంటి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను సేకరించుటలో పి ఎఫ్ సి సొర్సింగ్ టీమ్ కె. జగదీష్, ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు, సెందుర్తి డిగ్రీ కళాశాల కాలేజ్ విద్యార్థులు, సీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు L. అశ్విన్, ch. రామకృష్ణ మరియు సిబ్బంది , ది బానియన్ సంస్థ ప్రతినిధులు ఎం.నిరూపమ, మరియు సిబ్బంది, పోర్ట్ ఉద్యోగులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఏయు ఇంచార్జ్ సుబుద్ధి శ్రీరామ్, విద్యార్థి నాయకులు చైతన్య, వేణుగోపాల్, అంజిబాబు, ప్రశాంత్ సూర్యనారాయణ, సూర్యారావు సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం ద్వారా మానసిక ఒత్తిడి దూరం

జేడీ లక్ష్మీ నారాయణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పుస్తక పఠనం ద్వారా మనిషి మానసిక ఒత్తిడిని తగ్గించి నూతన ఆలోచనల పెంపునకు మార్గం సుగమం చేస్తుందని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జె డి లక్ష్మీనారాయణ అన్నారు.

విశాలాంధ్ర విశాఖ 21 వ పుస్తక మహోత్సవ ప్రాంగణాన్ని ఆయన ఆదివారం సాయంత్రం సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు ఆదిమ సమాజం నుంచి నేటి ఆధునిక యుగంలో అడుగుపెట్టే ద్వారానే మానవుడు తనను తాను తెలుసుకుంటూ, గత సమాజ నిర్మాణాన్ని నాగరికత అభివృద్ధి అవపోసన పట్టి నేటి ఆధునిక యుగంలో మెరుగైన స్థితిలో ఉండేందుకు కృషి చేయాలని, భవిష్యత్తులో మరింత మెరుగ్గా జీవితాన్ని కొనసాగించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేయడానికి పుస్తక పఠనం దోహదపడుతుందని అన్నారు. ఒక సమూహం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలంటే పుస్తక పఠనం చేయాలి ముక్యంగా చిన్న పిల్లల్లో పుస్తక పఠనం అలవాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆధునిక నాగరికత ప్రపంచంలో అన్యాయాలు, అక్రమాలు సెమిస్టర్ విద్యా పద్ధతిని ప్రవేశపెట్టి చట్టము, న్యాయము, వాటి అమలు చేసే విధానంలో నూతన ఒరవడిని తీసుకురావడం అద్భుత పరిణామం అన్నారు.

అనంతరం పిరిని గ్రేహౌండ్స్, అడవి నాతన కమాండర్ ట్రైనింగ్, ఫీల్డ్ అప రేషన్స్ కి పంపడం, నిర్దిష్ట సమయంలో 17 కిలోమీటర్ల దూరాన్ని చేరుకోవడం వంటి కఠిన తర యుద్ధ రీతులను అంది పుచ్చుకోవడంద్వారా 1998వ బ్యాచ్ పోలీసు అధికారుల చరితలోనే ఒక ప్రత్యేక బ్యాచ్ గా రూపుదిద్దుకోవడం జరిగిందని హెచ్ జె దొర, ఐపి శ్రీనివాసరావు చేయడం జరిగింది.

సంఘవిద్రోహశక్తులను, నక్సలైట్లను సమర్థవంతంగా అణిచివేయడంలో ఈ బ్యాచ్ అధికారుల పాత్ర అనిరవ్చనీయమని వారు పునరుద్ఘాటించారు. ఈ బ్యాచ్ పట్ల అతిథులుగా వచ్చిన అధికారులంతా కొనియాడడంతో పిరి శక్తి సామర్థ్యాలు సత్ఫలితాలనిచ్చాయనే భావన కారణంగా అభిప్రాయపడ్డారు. పుస్తక పఠనం ద్వారా అబ్రహం లింకన్, నెల్సన్ మండేలా, మహాత్మా గాంధీ, అంబేద్కర్ వంటి ఎందరో మేధావులు సమాజంలో ఉన్న అనేక అసమానతలపై పోరుబాట పట్టి, ప్రపంచంలో మానవులు అంతా సమానమే అనే భావన కల్పించారన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అక్కడ ఉన్న స్కూల్ పిల్లలు కి వారికి నచ్చిన పుస్తకాలు కొనుగోలు కి అయ్యే బిల్ మొత్తం ఆయన చెల్లించడంతో అక్కడ ఉన్న పలువురు పుస్తకప్రయులు సంతోషం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, బుక్ హౌస్ మేనేజర్ పి ఎ రాజు, సిబ్బంది మూర్తి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అపూర్వంగా 1998 బ్యాచ్ సబ్ ఇన్స్పెక్టర్స్ ఆత్మీయ సమ్మేళనం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 1998 వ బ్యాచ్ గా ఉద్యోగ విధులలో చేరి అంచలంచెలుగా ఎదిగి వివిధ హోదాలలో ఉన్న పోలీస్ అధికారులు తమ 25 వసంతాల వేడుకలను(సిల్వర్ జూబ్లీ ఫంక్షన్) ఆదివారం తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ(టిఎస్పిఏ)లో రెండు రోజుల పాటు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి హెచ్ జె దొర, అడిషనల్ డిజిపి, డైరెక్టర్ ఆఫ్ టిఎస్పిఏ వివి శ్రీనివాసరావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆనాటి సామాజిక స్థితిగతులు, నేర తీవ్రత, అడవు చేయడానికి చేపట్టిన చర్యలను గురించి గుర్తు చేసుకున్నారు. ఇందులోనే లా అండ్ ఆర్డర్, ఏ ఆర్, ఏపీ స్పెషల్ పోలీస్ విభాగం అధికారులు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి 280 అధికారులు హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆహుతులందరిని ఘనంగా సన్మానించుకోవడంతోపాటు, ఫోటో గ్యాలరీ, డాక్యుమెంటరీ చిత్రం ద్వారా 1998 ప్రాంతంలోని తమ వ్యక్తిగత అనుభవాలు, నవ్వితేశాలను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా అప్పటి బ్యాచ్ లోని 22 మంది అధికారులు వివిధ సందర్భాలలో మరణించిన విషయాలను జ్ఞాపకం చేసుకొని తీవ్ర భావోద్వేగానికి లోనై ఉద్విగ్నక్షణాలను అనుభవించడం గమనార్హం.

తులసి మొక్కలు పంపిణీ చేసిన స్వధర్మ వాహిని

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కార్తీక బహుళ ఏకాదశి సందర్భంగా స్వధర్మ వాహిని సంస్థ భక్తులు మహిళలకు తులసి మొక్కలు పంపిణీ చేసారు. సింహాచలం అప్పన్న సన్నిధిలో ఆదివారం రాజగోపురం పక్కన సాంస్కృతిక కళా వేదికను ఆనుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వర్ణ తులసి దళార్చన సందర్భంగా వందలాది మంది మహిళలకు తులసి మొక్కలను అందజేసారు. సింహాచలం ట్రస్టు బోర్డు సభ్యులు, స్వధర్మ వాహిని సంస్థ ప్రతినిధి దినేష్ రాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

జోన్ ఫోర్ కార్యాలయంలో స్పందన

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): జోన్ ఫోర్ కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు స్వీకరిస్తూ వాటిని ఏ విభాగానికి చెందిన వినతి పత్రాలను ఆయా అధికారులకు చేరవేయడంలో ముందంజ ఉంటూ అయాసమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నారు ఈ యొక్క స్పందన కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాటర్ సప్లై జీవీఎంసీ పిల్లి వెంకటరావు మరియు జోన్ 4 అధికారులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

మురళీనగర్ పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మురళినగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కేంద్ర గ్రంథాలయం మురళి నగర్ శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవములు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ వి ప్రసాద్ సభాధ్యక్షులుగా వ్యవహరించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి హాజరయ్యారు అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పుస్తక పఠనంలో బంగారు భవిష్యత్తు కలుగుతుందన్నారు గౌరవ అతిథులుగా నెడ్ క్యాప్ చైర్మన్ కె రాజు గ్రంథాలయ చైర్ పర్సన్ కె రమాదేవి ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ప్రత్యేక ఆహ్వానితులుగా కె రాజేవ్ గాంధీ ప్రభుత్వ ఉన్నత అధికారులు పాల్గొని ప్రసంగించి ఆశీస్సులు అందజేశారు తదుపరి గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదగా బహుమతులు అందజేశారు కార్యక్రమంలో గ్రంథాలయం ఇన్చార్జి పద్మజ భాను ప్రకాష్ నారాయణస్వామి వివిధ పాఠశాలల అధ్యాపకులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 11 వ వార్డ్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ఇజ్జాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం చే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ నగర పాలక సంస్థ నగర్ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్ పాల్గొని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. శివారు గ్రామాల నుంచి రోగులు అధిక సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. క్యాన్సర్ నిదారణ పరీక్షలు 201 మందికి, ఈసీజీ 106 మందికి,బీపీ327 రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఇటువంటి మంచి కార్య క్రమాలు చేస్తు అందరి ఆదరణ అభిమానాలు పొందుతున్న ఇజ్జాడ సత్యనారాయణ ను మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికర్ వైద్య నిపుణులు డాక్టర్. రమావతి, మెడికవర్ ఆఫీసర్ సిహెచ్. అనిల్ మోహన్, ఎస్. కునుమ, వైసీపీ వార్డ అధ్యక్షులు నేదురు సత్యనారాయణ, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాసరావు, వైసిపి నాయకులు కార్యకర్తలు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల కార్తీక వనమహోత్సవం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): దివ్యాంగులందరూ అన్ని రంగాలలో స్కిల్‌ని పెంపొందించుకోవాలని డాక్టర్ సురేష్ మీనన్ , కో ఆర్డినేటర్ ఏపీ డాక్టరేట్ ఫర్మ్ అరిలోవ లోని ముడసర్లోవ పార్క్ నందు దివ్యాంగుల కార్తీక వనమహోత్సవ కార్యక్రమం నందు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచిత వివాహ పరిచయ కార్యక్రమంలో వధూవరులను వేదికకు పరిచయం చేశారు. ఆట పాటలతో అలరించారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు నూకాప్పారావు, అధ్యక్షులు ఒమ్మిరామరాజు, తిరుపతి, గురుమూర్తి, భద్రం, బాల,గణపతి, మోహన్, ఈశ్వరరావు,సన్యస్ర, అరుణ, రమునాథ్ పండా, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

26న వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ రాక

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి ఈ నెల 26వ తేదీన జిల్లాకు వస్తున్నారని జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్ తెలిపారు. ఈ మేరకు సోమ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. 26వ తేదీ ఉదయం 9.30 గంటలకు పార్వతీపురం చేరుకుంటారని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రతినిధులతో జరిగే సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఉద్యాన కళాశాలను సందర్శిస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం బయలుదేరి విశాఖపట్నం వెళతారని ఆయన చెప్పారు.

శుక్లాంబరధరం వర్సెస్ కాఫీ

కాంచి మహా పెరియవర్ శ్రీ శ్రీ చంద్రశేఖర సరస్వతి స్వామి మంచి హాస్య ప్రియులు. ఒకరోజు తన శిష్యుని పిలిచి, "సంధ్య వందనం అయిందా? శుక్లాం బరధరం అయిందా? "అనిఅడిగారు. వెంటనే ఆ శిష్యుడు అయిందని తల ఆడించాడు. దానికి మహా పెరియవర్ అతనితో "శుక్లాం బరధరం చెప్పావా అని అడగలేదు. అయిందా అని అడిగాను " అన్నారు. శిష్యుని కి ఏమీ అర్థం కాలేదు. పెరియవర్ ఏమని అడిగారు? ఈ పదాలకు వున్న భేదాలేవీ బోధపడక పరితపించాడు. అతనికి సందేహంగానే వుంది. కొన్ని నిమిషాలు మౌనంగా గడిచిన తరువాత, మహా పెరియవర్ అతనితో "శుక్లాం బరధరం "చెప్పు చూద్దాం అన్నారు. పెరియవర్ చెప్పమన్న వెంటనే,"శుక్లాం బరధరం విష్ణుం శశి వర్ణం చతుర్భుజం ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే "అని శిష్యుడు చెప్పాడు. శిష్యుడు చెప్పింది విన్న మహాపెరియవర్ " దీనికి అర్థం తెలుసా? "అని అడిగారు. "తెలుసు "అని బదులు చెప్పిన శిష్యుడు, తెల్లని మనసు, యేనుగుల నల్లని రంగు, నాలుగు చేతులు,ప్రకాశమయిన ముఖం, అందరూ తలచి చూసేలా చేయు ఆకారం వున్న వినాయకుని స్మరిస్తే ఏవిధమైన ఆటంకాలు, బాధలూ వుండవని చెప్పాడు. అరే !సరిగ్గా చెప్పావే,దానికి ఇంకో అర్థం వుంది, అది నీకు తెలుసా? అని చెప్పినవ్వారు. శుక్లాం అంటే తెల్లనిది. అంటే పాలు. విష్ణుం అంటే నలుపు అది డికాషన్. శశి వర్ణం అంటే నలుపు తెలుపు కలిసినది. అంటే "కాఫీ". చతుర్భుజం అంటే నాలుగు చేతులు. అంటే, భార్యవి రెండు చేతులు, కాఫీ ఇవ్వగానే అందుకునే భర్తవి రెండు చేతులు కలిసి నాలుగు చేతులు. "ధ్యాయేత్ అంటే తలిచే తలపులు. అంటే అలాకాఫీ ఇవ్వడాన్ని మనసులో తలవగానే "ప్రసన్న వదనం "ముఖం వికసిస్తుంది ఆనమయంలో. "సర్వ విఘ్నోప శాంతయే "అంటే అన్ని వేదనలూ పోగొట్టేది. అనగా కాఫీ త్రాగితే వేదనలుతీరి, మనసు శాంతమవుతుందని అర్థం. "శుక్లాం బరధరం అయిందా "అన్న ప్రశ్నలో , కాఫీ త్రాగటం అయ్యిందా? అన్న అర్థం దానిలో ఇమిడి వుంది. అని తెలుసుకున్న శిష్యుడు మైమరచి నవ్వనారంభించారు. కంచి పెరియవర్ చిరునవ్వులు చిలకరించారు.

కర్ణ విలాపం (చెవి గోల)

నేను మీ చెవి మేము ఇద్దరము, కవలలము, కానీ మా దురదృష్టమేమిటంటే, ఇప్పటి వరకు మేము ఒకరినొకరు చూసుకోలేదు.

ఏ శాపమో తెలియదు. మేము ఎద మొహం పెడ మొహంగా అమర్చబడ్డాము.

మా బాధ్యత కేవలము. వినడము మాత్రమే. తిట్లు, చప్పట్లు, మంచి, చెడు, అన్నీ మేమ వింటాము.

కానీ క్రమ క్రమంగా మమ్మల్ని వస్తువుల్ని వేలాడదీసే ఆధారాలుగా మార్చేశారు. కళ్ళ జోడు బరువును మాపై మోపుతున్నారు. సమస్య కళ్లదైతే, సావు మోత మాకేమిటి?

బాల్యంలో చదువుకునేటప్పుడు, ఎవరికైనా మెదడు పని, చేయకపోతే మాస్టారు గారు, మమ్మల్నే మెలేస్తారు.

యవ్వనంలో పురుషులు, మహిళలు అందరూ అందమైన జూకాలు, కమ్మలు, లోలకులు, మొదలైనవి చేయించుకొని, మాపైన వేలాడదీస్తారు. రంధ్రాలు చేయడం, రక్తాలు కారడం మాకైతే, పొగడ్తలు మాత్రము ముఖానికి.

ఇక అలంకరణ చూడండి. ! కంఠకాన కాటుక, ముఖానికి క్రీములు, పెదవులకు లిప్‌స్టిక్, మరి మాపై ఎందుకు వివక్ష?

ఎప్పుడైనా ఏ కవి అయినా, ఏ శాయరీ అయినా చెవుల గురించి ప్రశంసిస్తూ పొగిడితే చెప్పండి. వారి దృష్టిలో కళ్ళు, పెదవులు, చెంపలు ఇవే సర్వస్వము.

కళ్లకు బాధ కలిగితే కన్నీరు కారుస్తాయి. ముక్కుకు బాధకలిగితే చీదుతుంది, నోటికి బాధ కలిగితే అబ్బో, అయ్యో అని మొత్తుకుంటుంది. మరి మాకు బాధ కలిగితే బయటకు తెలియకుండా లోలోపలే భరించాలి.

ఇక పోతే పెన్నులు, పెన్సిళ్లు, అగ్గి పుల్లలు, సిగారెట్లు, బీడీలు, ఇలా ఎవరికి కావలసింది వారు మా మీద దాస్తుంటారు.

ఇదివరకు హెడ్ ఫోన్లని మాకు మూతలు వేసేవారు, ఇప్పుడు హైత్యం పెరిగి, ఇయర్ ఫోన్లని మాలోపలికి తోసి మమ్మల్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు. ఏమండీ ఒక్కసారి మీ ముక్కుకు నోరుకు మూతవేసి చూడండి ఎం జరుగుతుందో.

మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు కరోనా మాయరోగం మా చావుకు వచ్చింది. ముక్కు, మూతి మూసుకోవడానికి వేసుకునే మాస్కులను కూడా మాకే తగిలిస్తున్నారు.

మేము చెవులమండీ, చెక్క కొయ్యలం కాదు, ఏది పడితే అది వ్రేలాడెయ్యడానికి.

మీకిష్టమొచ్చినట్లు కాకుండా మా పనికి మాత్రమే మమ్మల్ని వాడండి. చెవులే కదా అని చిన్న చూపు చూడకండి. మేం సంయమనం కోల్పోయామంటే మీరు కళ్ళు తిరిగి కింద పడతారు.

12వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12 వ వార్డు పెదగదిలి లో కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ అధ్వర్యంలో సీసీ రోడ్లు,కాలువ మరమ్మత్తులు కొరకు వి.ఎం.ఆర్.డి.ఏ జైర్ పర్సన్ , విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 32వ సచివాలయం పరిధి ప్రాంతంలో ఉన్న సింహగిరి కాలనీ, పెదగదిలి, శివాలయం పీధి ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు కోసం సుమారు 20 లక్షల వ్యయంతో పనుల చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసీపి అధ్యక్షుడు కన్నేటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాదల్ ప్రధాన కార్యదర్శి సత్తిమంద రెడ్డి, జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రెటరీ చొక్కార శేఖర్, స్థానిక వైస్సార్సీపీ నాయకులు బొట్ట కనకరాజు, వైసీపి నాయకురాలు పసంత గోవిందమ్మ, గుజ్జరి మురళి, శ్రీను, ఏ ఈ అప్పాజి, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, పవన్, వాటర్ డిసిప్లైంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అయంగా ఎన్టీఆర్ వైద్యాలయం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి ఎన్టీఆర్ వైద్య ఆలయం అవినీతిమయం మైందని అనకాపల్లి మాజీ శాసనసభ్యుడు నియోజకవర్గం ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ విమర్శించారు. సోమవారం స్థానిక గవర్నపాలెం లో ఉన్న తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ తన కమిషన్ల కోసమే అనుపత్రినీ నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్టీఆర్ వైద్యాలయంలో ఇంత అవినీతి జరుగుతున్నా జిల్లా కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదు అర్థం కావడం లేదు అన్నారు. వైద్యాలయం సూపరింటెండ్ వైకాపా నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారారని ఆయన విమర్శించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కు సేదల ఆరోగ్యం కన్నా కమిషన్ల పైనే శ్రద్ధ ఎక్కువ అని అన్నారు.వైద్యాలయంలో డీజల్ , మందులు, కాంట్రాక్ట్ కార్మికుల జీతాలలో కూడ అవినీతి జరిగింది.

అనుపత్రిలో అవినీతిపై విజిలెన్స్, ఏసీబీ వారు చెప్పిన జిల్లా కలెక్టర్ అనుపత్రిని పట్టించుకోవడం లేదని వాపోయారు.చిత్తశుద్ధి ఉంటే ఎన్టీఆర్ వైద్యాలయం పై చర్చకు రావాలన్నారు. . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం, యోగతో భావోద్వేగాలను నియంత్రించవచ్చు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ధ్యానం మానసిక సత్పవర్తనను చేకూర్చుతుంది. యోగతో భావోద్వేగాలను నియంత్రించవచ్చు' అని స్పిరిట్యువల్ లైఫ్ సొసైటీ వ్యవస్థాపకులు ఎస్.ఆర్.మూర్తి పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయం హాలులో శనివారం రాత్రి 'వ్యక్తిత్వ వికాసం' అంశంపై జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. మానవ జీవితానికి నర్వోన్నత లక్ష్యం, గమ్యం, ఆత్మ భగవత్సాక్షాత్కారాలు పొందడానికి 'ధ్యానం' ఒక్కటే మార్గమన్నారు. భారతీయ ఆధ్యాత్మిక రంగాన్ని సునంపన్నం చేసిన యోగ, ధ్యానం పట్ల ఆసక్తి విశ్వవ్యాప్తమైందన్నారు. సంస్థాగత మతాలతో విరక్తి చెందిన విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక శాస్త్ర వాగ్దానాల మాజుల భ్రమవీడి, భౌతికవాద సంస్కృతి దుష్పరిణామాల తాకిడిచే విసిగి వేసారిన పాశ్చాత్యులు యోగ, ధ్యానం దిశలో పయనిస్తున్నారన్నారు. భగవల్లాభమే లక్ష్యంగా ఆధ్యాత్మిక మార్గంలో పురోగమించే సాధకుల సంఖ్య పెరుగుతోందన్నారు. ఆధ్యాత్మిక పయనానికి ఉద్యుక్తులయ్యే ముందు ఆత్మ యొక్క యథార్థ స్వైజం, విశ్వం, భగవంతుడు-ఈ మూడిరటి గురించి, వీటి మధ్య నెలకొన్న పరస్పర సంబంధం గురించిన సైద్ధాంతిక జ్ఞానాన్ని సముపార్జించుకోవాలన్నారు. శరీరాన్ని సాధారణ స్థితికి తీసుకురావడానికి ధ్యానం చేయడం మంచిదన్నారు. ధ్యానంతో శక్తిపంతులుగా మారవచ్చన్నారు. ధ్యానంకు సమయం అంటూ లేదని, వీలు దొరికిన సమయాల్లో శ్వాసమీద ధ్యాసతో ధ్యానం చేయవచ్చని, శరీరంలోని అన్ని రసాయన ప్రక్రియలను సమతుల్యంలో ఉంచేది ధ్యానం ఉంచుతుందన్నారు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి యోగ సాధనంగా నిలుస్తుందన్నారు. చైతన్యం, ఏకాగ్రత, సృజనాత్మకత, స్వీయ-స్పృహ, విశ్రాంత, ప్రశాంతమైన మనస్సును యోగ, ధ్యానంతో సాధించవచ్చని స్పిరిట్యువల్ లైఫ్ సొసైటీ వ్యవస్థాపకులు ఎస్.ఆర్.మూర్తి చెప్పారు. అనంతరం ఆయన్ని శ్రీ గౌరీ గ్రంథాలయం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో స్పిరిట్యువల్ లైఫ్ సొసైటీ జోనల్ ఇన్‌ఛార్జ్‌లు విల్లూరి రెడ్డమ్మనాయుడు, పట్నాల నరేష్, జయా మూర్తి, శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, కోశాధికారి భీశెట్టి కృష్ణఅప్పారావు, మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), బొడ్డేడ జగ్గఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని కలెక్టరు కార్యాలయంలో నిర్వహించారు. నరసాపురంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లానుండి జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, జిల్లా అధికారులు, మత్స్యకార సంఘ నాయకులు, మత్స్యకారులు కలెక్టరు కార్యాలయంనుండి వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్య కార్పొరేషన్ ఛైరక్టరు పీ .పార్థసారథి మురళి కృష్ణ, జిల్లా మత్స్యకార సంఘ ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మణరావు, జిల్లా మత్స్యశాఖాధికారి వి.తిరుపతయ్య, మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు డి.గోపీకృష్ణ, నాగమణి, విలేజ్ ఫిషరీస్ సహాయకులు పాల్గొన్నారు.

ఇజ్జాడ ఆధ్వర్యంలో అయ్యప్పలకు అన్నదానం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9 వ వార్డు, విశాలాక్షి నగర్ శ్రీ భక్తకుటీరం రామాలయం లో శ్రీ అయ్యప్ప మిత్ర బృందం అధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇజ్జాడ సత్యనారాయణ సూర్య ప్రభ దంపతులు సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారి ప్రసాదం స్వీకరించేందుకు పరిసర ప్రాంతాల నుండి స్వామీలు, భవానీలు, వెంకటేశ్వర స్వామి దీక్ష తీసుకున్న స్వాములు 1000 మందికి పైగా హాజరై స్వామివారి ప్రసాదం స్వీకరించారు.

జాబ్ క్యాలెండరును విడుదల చేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ .సోమవారం పార్వతీపురం జిల్లా కలెక్టరేట్ నియోజవర్గం టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ .ద్వారపురెడ్డి జగదీష్ .మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు. ఆధ్వర్యంలో నిరసన జరిగింది.నిరుద్యోగ బ్రతిని ఎత్తివేయడమే కాకుండా కొత్త ఉద్యోగాలు మాట మరిచి ఈ ప్రభుత్వం మర్చిపోయిందని అన్నారు .ఈ ప్రభుత్వంలో యువతీ యువకులు ఉద్యోగాలు లేక రోడ్డుపై తిరుగుతూన్నారని ఆరోపించారు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు టిడిపి సీనియర్ నాయకులు గర్భాపు ఉదయభాను. జాగాన రవి .కేలా రంజక్ కుమార్ .కోరడ నారాయణరావు తోపాటు టిడిపి మండల నాయకులు పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దిశ యాప్‌పై అవగాహన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో సోమవారం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర మరియు న్యూకళ కాలేజీలు దగ్గర పరస్పర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు మహిళలు దిశ యాప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దిశ ఎస్సై సంతోషికుమారి మాట్లాడుతూ .ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన. దిశ చట్టం గురించి మహిళలకు సంప్రదించగానే తక్షణమే భద్రత కల్పించి వ్యవస్థను రూపొందించాలని. సీఎం వైఎస్ జగన్ ఆలోచన ఆదరణ రూపొందించిందిన .ఈ మొబైల్ యాప్ రక్షణ కోసం మహిళలను ప్రభుత్వం అందించిన అస్త్రం కోసం ఆధునిక సమాచారం సాంకేతిక సద్వినియోగం చేసుకుంటే రూపొందించిన ఈ యాప్ మహిళలో భద్రతకు పూర్తి భరోసాసిస్తుందని. ఎస్సై సంతోషికుమారి అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోషికుమారి. మహిళ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒకప్పుడు శివుని పట్ల చేసిన అపచారాలకు ప్రాయశ్చిత్తంగా బ్రహ్మ రుద్రయాగం చేయాలని నిశ్చయించి, యాగానికి వేదికగా ఈ ప్రదేశాన్ని ఎన్నుకొంటాడు.

వేదికగా ఎన్నుకోబడిన కారణంగా ఈ ప్రదేశానికి అంతర్వేది (అంతర్, వేదిక) అనే పేరు వచ్చింది అని చెబుతారు.

వశిష్ఠుడు ఇక్కడ యాగము చేసి నందు మూలముగా ఇది అంతర్వేదిగా ప్రసిద్ధి గాంచింది.

అంతర్వేది త్రికోణాకారపు (లంక) దీవిలో వుంది.

రక్తపలోచనుని కథ: హిరణ్యాక్షుని కుమారుడైన "రక్తపలోచనుడు" అనే రాక్షసుడు వశిష్ఠ గోదావరి ఒడ్డున అనేక సంవత్సరాలు తపస్సు చేసి శివుని నుంచి ఒక వరం కోరుతాడు.

రక్తపలోచనుని శరీరం నుంచి పడిన రక్తపు బిందువులు ఇసుక రేణువులమీద పడితే ఆ ఇసుకరేణువుల నుంచి బలవంతులైన రక్తపలోచనులు ఉద్భవించాలనే వరం పొందుతారు.

ఆ వరగర్వంతో అృయగాలు చేసే బ్రాహ్మణులను, గోవులను హింసించేవాడు.

ఒకసారి విశ్వామిత్రుడికి, వశిష్ఠుడికి జరిగిన సమరంలో రక్తపలోచనుడు విశ్వామిత్రుని ఖ్యాతి వచ్చి భీభత్సం సృష్టించి, వశిష్ఠుడి నూరుగురు పుత్రులను సంహరిస్తాడు.

వశిష్ఠ మహర్షి శ్రీ మహావిష్ణువుని ప్రార్థించగా విష్ణుమూర్తి లక్ష్మీనసింహుడై నరహరి అవతారంతో రక్తపలోచనుడుని సంహరించడానికి వస్తాడు.

నరహరి ప్రయోగించిన సుదర్శన చక్రంతో రక్తపలోచనుడి శరీరం నుండి రక్తం పడిన ఇసుక రేణువుల నుంచి వేలాది మంది రాక్షసులు జన్మిస్తారు.

నరశింహుడు ఈ విషయం గ్రహించి తన మాయాశక్తిని ఉపయోగించి రక్తపలోచనుని శరీరం నుండి పారిన రక్తం అంతా నేలపై పడకుండా చేస్తాడు.

అది రక్తకుల్య అనే నదిలోకి ప్రవహించేటట్లు చేసి రక్తపలోచనుడిపై సుదర్శన చక్రాన్ని ప్రయోగించి సంహరిస్తాడు.

ఈ రాక్షస సంహారం తర్వాత వశిష్ఠుని కోరికపై నరహరి ఇక్కడ "లక్ష్మీనృసింహస్వామి"గా వెలిశాడు.

ఈ రక్తకుల్య లోనే శ్రీ మహావిష్ణువు తన చక్రాయుధాన్ని శుభ్రపరచుకున్నాడని పురాణాలు చెబుతున్నాయి.

ఈ రక్తకుల్యలో పవిత్ర స్నానం చేస్తే సర్వపాపాలు హరిస్తాయని చెబుతారు. ??

అన్నాచెల్లెళ్ళగట్టు:

సముద్రంలో వశిష్ఠ గోదావరి నది కలిసేచోటును "అన్నాచెల్లెళ్ళ గట్టు" అంటారు.

ఇక్కడ సముద్ర నీటి మధ్య కొంత భాగం గట్టు మాదిరిగా పొడవుగా ఇసుక మేట వేసి వుంటుంది. దానికి అటు వైపు, ఇటువైపు నీరు వేరు వేరు రంగులలో ఒకవైపు స్వచ్ఛంగా, మరొకవైపు మట్టిగా కనిపిస్తుంది.

సముద్రం ఆటుపోట్లలలో కూడా ఇలాగే వుంటుంది.

నరసింహస్వామి సోదరిగా భావించే అశ్వరూఢాంబిక (గురాలక్క):

నరసింహస్వామికి రక్తపలోచనుడికి జరిగిన యుద్ధంలో రక్తపలోచనుడి రక్తం భూమి మీద పడకుండా నరసింహుడు పార్వతి అంశతో మాయాశక్తిని సృష్టిస్తాడు.

ఈ మాయాశక్తి అశ్వరూపంలో రక్తపలోచనుడి నుంచి పడిన రక్తాన్ని పిల్చేస్తూ అతని మరణానికి కారణమౌతుంది.

అనంతరం ఈ మాయాశక్తి "అశ్వరూఢాంబిక"గా వెలిసింది.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యతీర్థం..

పవిత్ర వశిష్ఠానది సాగర సంగమం చేసే పుణ్య స్థలం.. అంతర్వేది.. "దక్షిణ కాశీ" గా ప్రసిద్ధి చెందింది.

శిలా రూపంలో పశ్చిమముఖంగా కోరికలను తీర్చే స్వామి వారు ఉండడం ఈ క్షేత్ర విశిష్టత.

పిలిస్తే పలికే స్వామి వారుగా భక్తులు విశ్వసిస్తారు.

ఆర్తజన రక్షకుడు అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహస్వామి.

ఈ దివ్య క్షేత్రంలో కొలువై వున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనం సకల శుభప్రదం.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి "అంతర్వేది"

(అన్నా చెల్లెళ్ళ గట్టు)

స్పందనకు 91 దరఖాస్తులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. 91 దరఖాస్తులు స్పందన కార్యక్రమంలో అందాయి. స్పందనలో వచ్చిన అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా సంబంధిత జిల్లా అధికారులను జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ ఆదేశించారు.

అర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి :

భామిని మండలం మునుమకొండ గ్రామంలో 42 మంది గిరిజన కుటుంబాలు 20 సంవత్సరాలుగా నివసిస్తున్నామని, సర్వే నెంబర్ 57-1 ఏస్థిర్ణంనకు మొత్తం ఎకరములు 14.96 సెంటు భూమికి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని నిమ్మల అన్నయ్య మరియు గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.

సాలూరు మండలం దలేవలస గ్రామానికి చెందిన గ్రామస్తులు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో వ్యవసాయ బోర్లు మంజూరు చేయాలని, త్రీఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలని మువ్వల కమ్మయ్య, గ్రామస్తులు అర్జీ అందజేశారు.

సీతంపేట మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన ఎస్.సుశీల గ్రామానికి పంచాయతీ కార్యాలయాన్ని మంజూరు చేయాలని కోరారు.

జమ్మడుగూడ నుండి బంజరిగూడ బీటీ రోడ్డు పనులు ప్రారంభించారని, కానీ నేటికీ పూర్తి కాలేదని, వెంటనే రోడ్డుపనులు చేపట్టాలని కోరుతూ సీతంపేట మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన ఎస్.సుశీల దరఖాస్తు సమర్పించారు.

గుమ్మలక్ష్మీపురం మండలం పి.ఆమటి గ్రామానికి చెందిన ఎం.వల్లభుడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు.

గుమ్మలక్ష్మీపురం మండలం వంజరపుగూడ గ్రామానికి చెందిన ఎం.అనంతరావు తాను సాగుచేసుకుంటున్న అటవీ సాగు భూమిని సర్వే చేసి, సాగుభూమికి పట్టా ఇప్పించాలని కోరారు.

పార్వతిపురం మండలం సీతంపేట గ్రామం నుండి పార్వతిపురం రావడానికి సరైన రోడ్డు సదుపాయం లేదని, రోడ్డు నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ రోడ్డు నిర్మాణం పనులు నేటి వరకు పూర్తికాలేదని వెంటనే రోడ్డపనులు మొదలు పెట్టుటకు చర్యలు తీసుకోవాలని ఎం.నవరు కోరారు.

పార్వతిపురం మండలం సీతంపేట గ్రామంలో గ్రామీణ ఉపాధి పథకం ద్వారా చెరువు పనులు చేపట్టారని, కాని నేటికీ పూర్తి కాలేదని అందువలన వర్షం కురిస్తే వీధిలోకి నీరు బురదతో నిండిపోతుందని కావున చెరువు పనులు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఎం.నవరు అర్జీ అందజేశారు.

కొమరాడ మండలం రావికల్లవలస గ్రామానికి చెందిన దివ్యాంగుడైన వి.శంకరరావు మూడు చక్రాలుబండిని ఇప్పించగలరని కోరారు.

పార్వతీపురం మండలం బలగుడబ గ్రామానికి చెందిన సత్తిసరోజిని కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు.

పార్వతీపురం మండలం కృష్ణపల్లి గ్రామానికి చెందిన పి.సుందరమ్మ పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జి.పరహాలు, జిల్లా మలేరియా అధికారి కె. పైడి రాజు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఏ.లావణ్య, జిల్లా రవాణా అధికారి ఎం.శశి కుమార్, జిల్లా ప్రధాన అగ్ని మాపక అధికారి కె. క్రిను బాబు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎన్.సుధాకర్, క్రీడల చీఫ్ కోచ్ ఎన్. వేంకటేశ్వర రావు, జిల్లా రిజిస్ట్రార్ ఎం.ఎస్. కె. పూర్ణ చంద్, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎన్.ఎన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి పి. సీతారాం తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం పాత బస్టాండ్‌ను బాగు చేయండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పాత బస్టాండ్ ను పట్టించుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ. ఆనందను కలిసిన జనసేన పార్టీ జిల్లా నాయకులు పంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, బంటు శ్రీనివాస్ తదితరులు జిల్లా కేంద్రం పార్వతీపురం పాత బస్టాండు, రాయగడ రోడ్డు, దీప్తి లాడ్జింగ్ ప్రాంతాల్లో రోడ్డు గోతులు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత బస్టాండు, రాయగడ రోడ్డు, దీప్తి లాడ్జింగ్ జంక్షన్ లో ఉన్న రోడ్డు పెద్దపెద్ద గోతులు పడటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటూ గతంలో తాము నిరసన చేపట్టామన్నారు. దానికి స్పందించిన అధికారులు అప్పట్లో రాయి క్రషర్ బుగ్గి తెచ్చి అగ్గోతుల్లో పోసేసి చేతులు దులుపుకున్నారన్నారు. అప్పటినుంచి ప్రజలకు మరిన్ని కష్టాలు మొదలయ్యాయన్నారు. ఆ రహదారి గుండా ఒడిస్సా కు వందలాది వాహనాలు ప్రతిరోజు రాకపోకలు సాగిస్తున్నాయన్నారు. అందులో అధికంగా భారీ వాహనాలు ఉన్నాయన్నారు. దీంతో వాహనం వచ్చిన ప్రతిసారి దుమ్ము, ధూళి రేగి అక్కడ ప్రజలు నివసించలేని పరిస్థితి నెలకొందన్నారు. ఆ జంక్షన్లని వ్యాపారులతో పాటు నివాసితులు సైతం అక్కడ నివసించలేని దుస్థితి నెలకొందన్నారు. ఇళ్లల్లో పండుకున్న వంటలతో పాటు సామాన్లన్నీ దుమ్ము దూళితో నిండిపోతున్నాయన్నారు. వ్యాపారుల సరుకులన్నీ మట్టి కొట్టుకుపోతున్నాయి అన్నారు. ప్రజలు దగ్గు, జలుబు, గొంతు నొప్పులతో బాధపడుతున్నార న్నారు. కొత్త రోడ్డు ఎలాగు వేయలేరు, కనీసం గోతుల నైనా పూడ్చాలని కోరారు. వీలైతే ఒక్కసారి ఫీల్డ్ విజిట్ కి రావాలని కోరారు. మొదట్లో ఒకసారి జిల్లా కలెక్టర్ సైకిల్ పై వచ్చారని అప్పుడు ఆయన చూసిన గోతులు, రోడ్డపై పశువుల సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. వీలు చూసుకుని ఒకసారి క్షేత్రస్థాయిలో పర్యటించి పాత బస్టాండ్ లో రోడ్డు సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా పాతబస్టాండ్ లో వాహనాలు వచ్చే సమయంలో దుమ్ము ధూళి రేగే దృశ్యాన్ని సెల్ఫోన్లో జాయింట్ కలెక్టర్కు చూపించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆనంద్ స్పందించి మున్సిపల్ ఆర్ అండ్ బి అధికారులకు చర్యలు నిమిత్తం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ప్రతినిధి మాట్లాడుతూ వచ్చేనల 8వ తేదీన టెండర్ ఉందని టెండర్ జరిగాక పనులు ప్రారంభించే అవకాశం ఉందని బదులిచ్చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం ముందే, దుమ్ము ధూళి రేగుతోందని, ఆర్ అండ్ బి అధికారులు రాకపోకలు సాగించే రహదారి గోతులమైందన్న విషయాన్ని ఎవరో చెబితే చేయడం కాదని, చిత్తశుద్ధి ఉంటే అధికారులు ఈ పాటికి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాల్సి అవసరం ఉందన్నారు.

నారా చంద్రబాబును కలిసిన గాజువాక తమ్ముళ్లు

గాజువాక, (విశాఖ సమాచారమ్): టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,87 వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాధం (జగన్) మరియు గాజువాక మాజీ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు భేటీ అయ్యారు.ఈ సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు ఆయనకి పలు సూచనలు ఇచ్చినట్లు తెలియపరిచారు.టీడీపీ బలోపేతం కి కృషి చేస్తూ ప్రజలకు అండగా ఉండాలని ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు.ఆక్రమణలు పై స్పందించిన తీరు పై ఆయనిని అభినందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, టీడీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు మరియు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ రావు, అనకాపల్లి మాజీ తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు పీలా గోవింద, గాజువాక తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు వాసు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణ గ్రంథము)

ఇరువది తొమ్మిదవ రోజు పారాయణము

సప్తవింశోధ్యాయము

నారదుని హితవుపై రవంత చింతించిన రవిసుతుడు- ఆ ధనేశ్వరునకు ప్రేతపతియనే తన దూతను తోడిచ్చి, నరకాన్ని తరింపచేయవలసినదిగా ఆదేశించారు. ఆ దూత, ధనేశ్వరుని తనతో తీసుకొని వెడుతూ మార్గమధ్యమందలి నరక భేదాలను చూపిస్తూ వాటి గురించి ఇలా వినిపించసాగాడు.

తప్తవాలుకము: 'ఓ ధనేశ్వరా! మరణించిన వెంటనే, పాపకర్ములు ఇక్కడ కాల్చబడిన శరీరములు కలవారై - దిక్కులు ప్రళ్ళయ్యేలా రోదించుతూ వుంటారు. దీనినే 'తప్తవాలుక నరకము' అంటారు. వైశ్యదేవపరులైన అతిథులను పూజించనివారూ, గురువులను - అగ్నిని - బ్రాహ్మణులను - గోవును - వేదవిదులను - యజమానిని - కాళ్లతో తన్నిన వారి పాదాలను మా యమదూతలు ఎలా కాల్చుతున్నారో చూడు.

అంధతామిస్రము: ఈ నరకములో సూది మొనలు వంటి భయంకర ముఖాలు కలిగిన పురుగులు - పాపాత్ముల శరీరాలను దొలిచి వేస్తూ వుంటాయి. ఇది పదహారు రకములుగా - కుక్కలు, గ్రద్దలు, కాకులు మొదలగు పక్షి జంతు సమన్వితమై వుంటుంది. పరుల రహస్యాల్ని భేదించే పాపాత్ములందరూ ఈ నరకంలోనే దండింపబడుతూంటారు.

క్రకచము: అనే పేరుగల ఈ నరకం మూడవది. ఇక్కడ పాపాత్ములను అడ్డముగానూ, నిలువుగానూ, ఏటవాలుగానూ, సమూలముగానూ, అంగాంగాలుగానూ రంపాలతో కోస్తుంటారు.

అసిపత్రవనం: నాలుగు నరకధోరణి అయిన దీనినే అసిపత్రవనం అంటారు. భార్యా-భర్తలను, తల్లి-దండ్రుల నుండి సంతానమును ఎడబాపులు చేసే పాపులంతా ఈ నరకానికి చేరి - నిలువెల్ల బాణాలతో గుచ్చబడి అసిపత్రాలచే శరీరాలు చించబడి, ధారలుగా కారే నెత్తుటి వాసనకు వెంటబడి తరమే తోడేళ్ల గుంపులకు భయపడి, పారిపోవాలని పరుగులు తీసి, పారిపోయే దిక్కులేక పరితపిస్తూ వుంటారు. చంపుట, భేదించుట మొదలగు విధులతో ఈ నరకం ఆరు రకాలుగా వుంటుంది.

కూటశాల్మలి: పదహారు రకాలుగా దండించేవీ - పరస్త్రీలనూ, ద్రవ్యాన్ని హరించే వాళ్లూ, పరాపకారులూ అయిన పాపులు వుండేది 'కూటశాల్మలి' నరకం.

రక్తపూయము: 'రక్తపూయ' మనే ఈ విభాగం ఆరవనరకం. ఇక్కడ పాపాత్ములు తల క్రిందులుగా వ్రేలాడుతూ యమకింకరుల చేత దండించబడుతూ వుంటారు. ఎవరైతే తమ కులాచారధర్మా తినకూడని వస్తువులు తింటారో, పరులను నిందిస్తారో, చాడీలు చెబుతుంటారో - వారంతా ఈ నరకంలోనే వుంటారు.

కుంభీపాకము: మొట్టమొదట నీకు విధించబడినదీ ఘోరాతి ఘోరమైనదీ, నరకాలన్నిటిలోకీ నికృష్టమైనదీ అయినది ఈ 'కుంభీపాకమే ఏడవ నరకం. దుష్టద్రవ్యములు, దుర్భరాగ్ని కీలలు, దుస్సహ దుర్గంధాలతో కూడి వుంటుంది. రౌరవము: నరకాలలో ఎనిమిదవైన ఈ 'రౌరవం' దీర్ఘకాలికమని తెలుసుకో. ఇందులో పడిన వారు కొన్ని వేల సంవత్సరములు దాకా బైటపడలేరు.

ధనేశ్వరా! మన ప్రమేయం లేకుండా మనకు అంటిన పాపాన్ని శుష్కమనీ, మనకు మనమై చేసుకున్న పాపాన్ని ఆర్ద్రమనీ అంటారు. ఆ రెండు రకాల పాపాలూ కలిపి ఏడు విధాలుగా వున్నాయి. 1. అవీక్షర 2. పాంక్తేయం 3. మలినికరణం 4. జాతిభ్రంశం, 5.ఉపపీతకం 6. అతిపాతకం 7. మహాపాతకం. ఈ పరిదృశ్యమానులైన నరుల చేత ఉపరి ఏడు రకాల నరకాలూ పరుషగా అనుభవింపబడుతూ వున్నాయి. కాని, నువ్వు కార్తీక వ్రతస్థులైన వారి సాంగత్యం ద్వారా పొందిన అమితపుణ్యం కలిగిన వాడవు కావడం వలన ఈ నరకాలను కేవల దర్శనమాత్రంగానే తరించగలిగావు. పై విధంగా చెబుతూ - యమదూతయైన ప్రేతాధిపతి, అతనిని యక్షలోకానికి చేర్చాడు. అక్కడ అతడు యక్షరూపుడై, కుబేరునకు అప్తుడై, ధనయక్షుడనే పేరును పొందాడు. విశ్వామిత్రుడు అయోధ్యలో ఏర్పరచిన ధనయక్షతీర్థం ఇతని పేరు మీదనే సుమా! అందువలన, సత్యభామా! పాపహరిణీ, శోకనాశిని అయిన ఈ కార్తీక వ్రత ప్రభావం వల్ల మానవులు తప్పనిసరిగా మోక్షాన్ని పొందగలరనడం ఏ మాత్రమూ అతిశయోక్తి లేదు' అని - సత్యభామకు చెప్పిన వాడై - శ్రీకృష్ణుడు సాయం సంధ్యానుష్ఠానార్థమై స్వీయ గృహానికి వెళ్లాడని - సూతుడు ఋషులకు ప్రవచించాడు.

సప్తవింశోధ్యాయ సమాప్తః (ఇరువది ఏడవ అధ్యాయము సమాప్తము)

అష్టావింశోధ్యాయము

సూత ఉవాచ: ఈ కార్తికమాసము పాపనాశని, విష్ణువుకు ప్రియకరి, వ్రతస్థులకు ముక్తి - ముక్తిదాయిని అయి వుంది. కల్పోక్త విధిగా ముందుగా విష్ణు జాగరణము, ప్రాతఃస్నానము, తులసి సేవ ఉద్యాపనం, దీపదానం - అనే ఈ అయిదింటినీ కూడా కార్తీక మాసంలో ఆచరించినవారు ఇహన భుక్తిని పొందుతున్నారు. పాపాలు పోవాలన్నా, దుఃఖాలు తీరాలన్నా, కష్టాలు కడతేరాలన్నా కార్తీక వ్రతాన్ని మించినది మరొకటి లేదు. ధర్మార్థ కామమోక్షాలు నాలుగింటి కోనమూ ఈ కార్తీక వ్రతం ఆచరించవలసి వుంది. కష్టములలో వున్నవాడయిననూ, దుర్ధారణ్యగతుడయిన, రోగి అయినా సరే - విడువకుండా ఈ వ్రతాన్ని పాటించాలి. ఎటువంటి ఇబ్బందులు కలిగినాసరే వ్రతమును మానకుండా శివాలయంలోనో, విష్ణ్వాలయంలోనో హరి జాగరాన్ని ఆచరించాలి. శివ విష్ణు దేవాలయ చేరువలో లేనప్పుడు రావిచెట్టు చద్దగాని, తులసీవనంలో గాని వ్రతం చేసుకొనవచ్చును. విష్ణ సన్నిధానంలో విష్ణు కీర్తనలు ఆలపించే వాళ్లు సహస్ర గోదానఫలాన్ని, వాద్యాలు వాయించే వాళ్లు అశ్వమేధ ఫలానినీ, నర్తకులు సర్వతీర్థాల స్నానఫలాన్ని పొందుతారు. ఆపదలలో వున్నవారూ, రోగీ మంచినీరు దొరకనివాడూ - ఏళ్లు శేషవనామములతో లాంఛన మార్జన మాచరించితే చాలు. వ్రతోద్యాపనకు శక్తి లేని వాళ్లు బ్రాహ్మణులకు భోజనం పెడితే సరిపోతుంది.

శ్లో %××% అవ్యక్త రూపిణో విష్ణోః స్వరూపా బ్రాహ్మణోభువి ?

శ్రీ మహా విష్ణువు యొక్క స్వరూపమే బ్రాహ్మణుడు. కావున కార్తీకమందు బ్రాహ్మణుని సంతోషపరచడం చాలా ప్రధానం.

అందుకుగాను శక్తిలేనివాళ్లు గోపూజ చేసినా చాలును. ఆపాటి శక్తియినా లేని వాళ్లు రావి, మర్రి వృక్షాలనూ పూజించినంత మాత్రం చేతనే వ్రతాన్ని సంపూర్తి చేసిన ఫలాన్ని పొందగలుగుతారు.

దీపదానం చేసే స్థోమతు లేనివారు, దీపారాధనకయినా తాహతు లేని వారు - ఇతరులచే వెలిగించబడిన దీపాన్ని ప్రజ్వలింప చేసి గాలి మొదలైన వాటి వలన అది ఆరిపోకుండా పరిరక్షించినా కూడా పుణ్యం పొందుతారు. పూజకు తులసి అందుబాటులో లేనివారు - తులసికి బదులు విష్ణుభక్తుడైన బ్రాహ్మణుని పూజించాలి.

రావి - మర్రి

సూతుడు చెప్పినది విని - ఇతర వృక్షములన్నిటి కంటే కూడా రావి, మర్రి వృక్షాలు మాత్రమే గో బ్రాహ్మణ తుల్య పవిత్రతని ఎలా పొందాయి అని అడిగాడు సూతుడు. పూర్వమొకసారి పార్వతీ-పరమేశ్వరులు మహాసురత భోగంలో వుండగా - కార్యాంతరం వలన దేవతలు, అగ్ని - కలిసి బ్రాహ్మణ వేషధారులై వెళ్లి ఆ సంభోగానికి అంతరాయం కలిగించారు. అందుకు కినిసిన పార్వతీ దేవి 'స్పష్టిలోని క్రిమికీటకాదులు సహితము సురతములోనే సుఖపడుతూ వున్నాయి. అటువంటిది మీరు మా దంపతుల సంభోగ సుఖాన్ని చెడగొట్టారు. నాకు సురత సుఖభ్రంశాన్ని పాటించిన మీరు చెట్లయి పడి వుండండి' అని శపించింది. తత్కారణంగా దేవతలంతా వృక్షాలుగా

పరిణమించవలసి వచ్చింది. ఆ పరిణామంలో బ్రహ్మ పాలాశవృక్షంగానూ, విష్ణువు అశ్వత్థంగానూ, శివుడు వటుమూగానూ మారారు. బ్రాహ్మకు పూజార్హత లేదు. జగదేక పూజనీయులైన శివకేశవ రూపాలు గనుకనే రావి, మర్రి వృక్షాలకు అంతటి పవిత్రత కలిగింది. వీటిలో రావిచెట్టు శని దృష్టికి సంబంధితమైన కారణంగా శనివారం నాడు మాత్రమే పూజనీయమైంది. ఇతర వారాలలో రావిచెట్టును తాకరాదు సుమా! అంటూ చెప్పడాన్ని ఆపాడు సూతుడు.

(ఇరువది ఏడు - ఇరువది ఎనిమిది అధ్యాయములు)

ఇరువది తొమ్మిదవ (బహుళ చ తుర్దశి) రోజు పారాయణము సమాప్తము.

చలికాలంలో వెచ్చగా ఉండాలంటే ఏం తినాలంటే..

చలికాలంలో మిమ్మల్ని వెచ్చగా, చురుగ్గా ఉంచే కొన్ని అనుకూలమైన ఆహారపు అలవాట్లు ఉన్నాయి.

వేడి సూప్స్.. ఎక్కువ మొత్తంలో కూరగాయలతో పీటిని చేస్తాం. పప్పులు, తృణధాన్యాలు, ఏదైనా సెమీ లిక్విడ్ కంపోజిషన్‌తో చేస్తారు. చలికాలంలో సూప్స్ వెచ్చదనానికి మంచి అప్షన్. చిటికెడు ఉప్పు, మిరియాలు, దాల్చినచెక్క, ఇతర మసాలా పదార్థాలు వేయడం వల్ల బాడీని వేడిగా ఉంచుతుంది. తినడగన వాటికి రుచిని యాడ్ చేయడంలో కీ రోల్ పోషిస్తుంది.

మాంసం.. మీట్ కూడా శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. శక్తిని కూడా ఇస్తుంది. బరన్, ప్రోటీన్‌కి గొప్ప మూలం. జీవక్రియను పెంచడంలో హెల్ప్ చేస్తుందది. ఇది సెమీ కుక్డ్, కుక్డ్ రూపాల్లో, సూప్, కర్రీస్, ఫ్రై ఇలా ఏదైనా చేయొచ్చు.

వేడి డ్రింక్స్.. వేడి డ్రింక్స్ అంటే గృహిణులు, పనిచేసే వారు, కుటుంబంలోని రిటైర్డ్ అందరూ ఇష్టపడతారు. ప్రతి ఒక్కరూ తమకు ఇష్టమైన డ్రింక్స్, టీ, కాఫీ, ఫ్లేవర్డ్ మిల్క్, సూప్, జ్యూస్‌లన్ రెగ్యులర్‌గా తింటాం. మీ క్రేవింగ్స్‌ని తగ్గిడమే కాకుండా.. ఈ డ్రింక్స్ మిమ్మల్ని వెచ్చగా ఉంచుతాయి.

నెయ్యి.. నెయ్యి అనేది ప్రతి ఆహారం, పప్పులు, కూరగాయలు, చపాతీ, పాలు మొదలైన వాటితో వాడే సహజ పదార్థం. ఈ భాగం మీ శరీర ఉష్ణోగ్రతను సరిగ్గా ఉండేలా చేస్తుంది. ఇమ్యూనిటిని బలపరుస్తుంది. దీంతో ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చు. అలానే తీసుకోవచ్చు.

అల్లం.. దగ్గు, జలుబు వంటి వాటికి చికిత్స కోసం అత్యంత ప్రభావవంతమైన హెర్బ్ కాకుండా.. అల్లం రక్త ప్రవాహాన్ని కూడా పెంచుతుంది. దీంతో శరీరాన్ని వేడిగా ఉంచే ఓ అద్భుతమైన భాగం. గొంతు ఇన్ఫెక్షన్ నుండి తక్షణ ఉపశమనం కోసం దీనిని టీ, నీటిలో ఉడకబెట్టడం ద్వారా హెర్బ్‌గా వాడొచ్చు.

డ్రై ఫ్రూట్స్, నట్స్.. ఇవి కొవ్వుతో కూడిన గొప్ప మాధ్యమం. శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. డ్రై ఫ్రూట్స్, నట్స్ కూడా ఆహారానికి మంచి ఆప్షన్స్. తక్కువ మొత్తంలో తీసుకోవడంలో సమానమైన శక్తిని అందిస్తాయి. వాటిలో కొన్ని బరన్ కూడా అందిస్తాయి. ఏ సీజన్‌లో అయినా తినడానికి అనుకూలంగ ఉంటుంది. అయితే, చలికాలాలు చాలా ప్రాధాన్యతనిస్తాయి.

బెల్లం.. ఇది మన దేశంలోని వివిద ప్రాంతాల్లో సాధారణంగా ఉపయోగించే స్వీటెనర్. బరన్‌తో కూడి ఇది జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. శరీర వేడిని అలానే ఉంచుతుంది. ఇది మలబద్ధకాన్ని దూరం చేసి జీవక్రియను పెంచుతుంది. చలికాలంలో ప్రతిరోజూ భోజనం చేశాక కొద్దిగా బెల్లం తీసుకోవడం మంచిది.

నువ్వులు.. హల్వా, లడ్డూ, పొడర్, ఏదైనా రూపంలో నువ్వులు తీసుకోవడం మంచిది. దీని వల్ల శరీరం వేడిగా ఉంటుంది. ఇందులో బరన్, కాల్షియం ఎక్కువగా ఉంటుంది. జలుబు నుండి ఉపశమనంతో పాటు శరీరానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి.

కలబంద రసంలో ఈ 2 పదార్థాలు కలుపుకుని తాగితే పొట్ట త్వరగా తగ్గుతుంది..!

ప్రకృతి మనకు ఎన్నో రకాల ప్రయోజనాలను అందించింది. అద్భుతమైన పదార్థాలలో కలబంద ఒకటి. మందపాటి కండకలిగిన భాగం కలిగిన కలబందను ఆయుర్వేదంలో అనేక ఆరోగ్య మరియు సౌందర్య సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. కలబంద ఇంట్లోనే సులభంగా పెంచుకునే మొక్క. ఇది వివిధ సౌందర్య ఉత్పత్తులలో కీలకమైన పదార్థంగా కూడా ఉపయోగించబడుతుంది. అయితే కలబంద చర్మానికి ఎంత అద్భుతం చేస్తుందో, దాని వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

మార్గం ద్వారా, కలబంద ఒక కూల్ స్టఫ్. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా శరీర బరువును తగ్గించడంలో ఇది చాలా సహాయపడుతుంది. దీనికి ఉత్తమ మార్గం కలబంద రసం తీసుకోవడం. ముఖ్యంగా కలబంద రసంలో నిమ్మరసం, తేనె కలిపి తాగితే త్వరగా బరువు తగ్గుతారు.

బరువు తగ్గడంలో కలబంద ఎలా పని చేస్తుంది? విటమిన్లు మరియు ఖనిజాలతో పాటు, కలబందలో బరువు తగ్గడాన్ని ప్రోత్సహించే కొన్ని క్రియాశీల సమ్మేళనాలు కూడా ఉన్నాయని నమ్ముతారు. ఇది శరీరం యొక్క జీవక్రియను పెంచుతుంది, శరీరంలో నిల్వ ఉన్న అదనపు కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది మరియు వేగంగా బరువు తగ్గడానికి దారితీస్తుంది.

అలోవెరా యొక్క ఇతర ప్రయోజనాలు కలబంద రసం తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మరియు ఇందులో ఉండే అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ-రాడికల్స్ వల్ల కలిగే సెల్ డ్యామేజ్‌ను నిరోధించడంలో సహాయపడుతుంది.

బరువు తగ్గడానికి నిమ్మకాయ ఎలా సహాయపడుతుంది? నిమ్మకాయ శరీరాన్ని డీహైడ్రేషన్ నుండి నివారిస్తుంది, శరీర జీవక్రియను పెంచుతుంది మరియు సంతృప్తికరమైన అనుభూతిని ఇస్తుంది. ఇవి బరువు తగ్గడంలో సహాయపడతాయి. ఒక గ్లాను నిమ్మరసం కూడా కనీసం 6 కేలరీలు బర్న్ చేస్తుందని చెబుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు తమ ఆహారంలో నిమ్మకాయను ఎక్కువగా చేర్చుకోవడం వల్ల త్వరలోనే చాలా మంచి ఫలితాలు కనిపిస్తాయి.

బరువు తగ్గడానికి తేనె ఎలా సహాయపడుతుంది? తేనె ఇంధనంగా పనిచేస్తుంది మరియు కాలేయం గ్లూకోజ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ గ్లూకోజ్ మెదడులోని చక్కెర స్థాయిలను ఎక్కువగా ఉంచుతుంది మరియు కొవ్వును కరిగించే హార్మోన్లను విడుదల చేసేలా చేస్తుంది. తేనె యొక్క పూర్తి ప్రయోజనాలను పొందడానికి, మీ ఆహారంలో తేనెను చక్కెర ప్రత్యామ్నాయంగా ఉపయోగించండి.

అలోవెరా జ్యూస్ తయారీకి కావలసిన పదార్థాలు:
అలోవెరా జెల్ - 2 టేబుల్ స్పూన్లు, నిమ్మరసం - 1 టీస్పూన్ (రసం తీసుకోండి), తేనె - 1 టేబుల్ స్పూన్, పుదీనా- 5-6 ఆకులు.

రెసిపీ తయారుచేయు విధానం: మిక్సీ జార్‌లో అలోవెరా జెల్, నిమ్మరసం, పుదీనా, 1 టంబ్లర్ నీళ్ల పోసి బాగా రుబ్బుకోవాలి. తర్వాత టంబ్లర్‌లో పోసి అందులో తేనె కలిపి తీసుకుంటే కలబంద రసం రెడీ.

ఎప్పుడు తాగడం మంచిది? మీరు బరువు తగ్గాలనుకుంటే, ఉదయం నిద్రలేచిన తర్వాత ఖాళీ కడుపుతో ఒక టంబ్లర్ తాగాలి. ముఖ్యంగా అలోవెరా జ్యూస్ ను ఎక్కువగా తాగకండి. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ ఎదుర్కోవాల్సి రావచ్చు.

వారానికోసారి ఉపవాసం.. బరువు తగ్గడంతో పాటు చాలా లాభాలున్నాయి

చాలా ఉపవాసం ఉండటాన్ని అధ్యాత్మికతకు లింక్ చేస్తారు. దేవుడి మొక్కుకుని ఉపవాసం చేయడం, రంజాన్ మాసంలో ఉపవాసం ఉండటం కేవలం దైవికంగానే పరిగణిస్తారు. అయితే ఉపవాసం ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నైద్యులు.

ఉపవాసం చేయడం వల్ల శరీరం శుభ్రం అవుతుందని చెబుతున్నారు న్యూట్రిషనిస్టులు. ఉపవాసం ఉండటం వల్ల శరీరంలో పేరుకు పోయిన కొవ్వు కరగడంతో పాటు శరీరం పూర్తిగా శుభ్రం అవుతుందని అంటున్నారు. అయితే ఉపవాసం నుండి మంచి ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందాలంటే వారానికి ఒకసారి లేదా రెండు సార్లు మాత్రమే చేయాలని సూచిస్తున్నారు. ఉపవాసం చేయడం వల్ల శరీరానికి అందాల్సిన పోషకాలు అందవు. అయితే వారానికోసారి ఉపవాసం చేయడం అనేది అత్యుత్తమమని అంటున్నారు.

వారానికి ఒకసారి ఉపవాసం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు

1. ఉపవాసం కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది

ఉపవాసాన్ని ఆహారంగా భావించే బదులు, క్యాలరీ పరిమితి పరంగా దాని గురించి ఆలోచించడానికి ప్రయత్నించండి. మనం రోజువారీ కేలరీల కంటే ఎక్కువగా తినడం వల్ల బరువు పెరుగుతాము. వారంలో ఒక రోజు కేలరీలను విపరీతంగా తగ్గించినట్లయితే, కేలరీల లోటును సృష్టించడం వల్ల కొవ్వు తగ్గడానికి దారితీయవచ్చు.

శరీరానికి ఇప్పటికీ పని చేయడానికి శక్తి అవసరం, కానీ ఉపవాస స్థితిలో అది చక్కెర కంటే కొవ్వు నిల్వలను ఇంధనం కోసం ప్రాథమిక వనరుగా మారుస్తుంది. ఉపవాస సమయంలో అనుభవించే ఇన్సులిన్ తగ్గుదల కూడా కొవ్వును కరిగిస్తుంది.

2. ఉపవాసం మీ హార్మోన్లను అదుపులో ఉంచుతుంది మనం తీసుకునే ఆహారం శరీరంలోని హార్మోన్లపై ప్రభావం చూపుతుంది. లెప్టిన్, గ్రెలిన్(ఆకలిని నియంత్రించే హార్మోన్) హార్మోన్లు ఆహారం వల్ల ప్రభావితం అవుతాయి. ఊబకాయంలో లెప్టిన్ స్థాయిలు సాధారణంగా ఎక్కువగా ఉంటాయి. ఇది లెప్టిన్ నిరోధకతను సూచిస్తుంది. అంటే మీరు అధిక బరువుతో ఉన్నారని, కానీ మీ మెదడు దానిని గుర్తించలేకపోయిందని అర్థం. రోజు తప్ప రోజు ఉపవాసం చేయడం వల్ల లెప్టిన్, గ్రెలిన్ హార్మోన్లపై పాజిటివ్ ప్రభావం పడుతున్నట్లు అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఉపవాసం ఉన్న సమయంలోనూ ఆకలి, కడుపు నిండిన భావనను సక్రమంగా కలిగేలా చేస్తాయని వెల్లడైంది.

3. రక్తపోటును తగ్గిస్తుంది హైపర్‌టెన్షన్ లేదా అధిక రక్తపోటు అనేది గుండె జబ్బులు, స్ట్రోక్‌తో సహా మొత్తం హృదయ సంబంధ సమస్యలతో ముడిపడి ఉంటుంది. అయితే ఉపవాసం చేయడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుందని పరిశోధనల్లో తేలింది. రక్తపోటు తగ్గడానికి కారణం ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరగడం. మూత్రపిండాలలో సోర్టైన్(సైన్ యొక్క విసర్జన కారణంగా మీ రక్త నాళాలు తెరుచుకోవడం మరియు ఒత్తిడి విడుదల కావడం వల్ల వచ్చినట్లు భావిస్తున్నారు.

4. ఇన్సులిన్ సెన్సిటివిటీని తిరిగి ట్రాక్‌లోకి తీసుకువస్తుంది బరువును నిర్వహించడానికి ఇన్సులిన్ స్థాయిలను నిర్వహించడం కీలకం. ఉపవాసం ఇన్సులిన్ సెన్సిటివిటీపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని అధ్యయనాల్లో వెల్లడైంది. కార్బోహైడ్రేట్లను బాగా తట్టుకోగల శరీరం యొక్క సామర్థ్యం. ఇన్సులిన్ అనేది ప్యాంక్రియాస్ నుండి స్రవించే కొవ్వు నిల్వ హార్మోన్. ఇది మీ శరీరం మీ రక్తంలోని గ్లూకోజ్‌ను ఇంధనంగా ఉపయోగించుకునేలా చేస్తుంది. భోజనం చేసిన తర్వాత, మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇది ఇన్సులిన్‌ను విడుదల చేయమని ప్యాంక్రియాస్‌కు సందేశాన్ని పంపుతుంది. ఇన్సులిన్ కణాలకు అతుక్కొని కణాలను శక్తి కోసం చక్కెరను గ్రహించేలా చేస్తుంది. ఊబకాయం ఉన్న వ్యక్తులు పేలవమైన ఇన్సులిన్ సెన్సిటివిటీని కలిగి ఉంటారు. దీని వలన కొవ్వు నిల్వలు పెరుగుతాయి. ఉపవాసం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి, మొత్తం కొవ్వు నిల్వను తగ్గించడానికి సహాయపడే నిర్దిష్ట ప్రోటీన్ల స్థాయిలను పెంచుతుందని చూపబడింది.

5. తెలివిగా మారుస్తుంది తక్కువ తినడం వల్ల మీరు తెలివిగా మారవచ్చు! ఉపవాసం బ్రెయిన్-డెరైవ్డ్ న్యూరోట్రోఫిక్ ఫ్యాక్టర్ అనే ప్రోటీన్ ఉత్పత్తిని పెంచుతుంది. BDNF అనేది మీ మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహించే న్యూరాన్‌ల ఉత్పత్తిని సూచించే ప్రోటీన్. ఈ శక్తివంతమైన ప్రోటీన్ అల్జీమర్స్, పార్కిన్సన్స్ వ్యాధికి సంబంధించిన లక్షణాలను ఎదుర్కోవడానికి కూడా చూపబడింది.

6. రోగనిరోధక శక్తిని పెంచుతుంది పోషకాల కొరత కారణంగా ఇన్ఫెక్షన్‌తో పోరాడే మన శరీరం సామర్థ్యంపై తక్కువ తినడం ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని మీరు ఊహిస్తారు. కానీ మానవులుగా, సాధారణ ఆహారం కొరత ఉన్న సమయంలో తక్కువ వ్యవధిలో వెళ్ళడానికి అభివృద్ధి చెందాము. అందువల్ల 'ఆకలితో ఉండటం' మన శరీరం యొక్క సహజ స్థితి యొక్క భాగమని సూచించబడింది. తక్కువ కాల వ్యవధిలో తక్కువ కేలరీలను తీసుకోవడం వల్ల శరీరంలోని కణజాల రోగనిరోధక శక్తితో ప్రత్యక్ష సంబంధం ఉందని అధ్యయనాలు చూపాయి. మరో మాటలో చెప్పాలంటే, తక్కువ తినడం రోజువారీ ఇన్ఫెక్షన్లతో పోరాడే రోగనిరోధక ప్రతిస్పందనకు దారితీస్తుంది.

7. ఎక్కువ కాలం జీవించడానికి సహాయపడుతుంది 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు ఉపవాసం ఉండటం వలన ఆటోఫాగి అని పిలవబడే దాన్ని ప్రేరేపిస్తుంది. ఆటోఫాగి అనేది వయస్సు పెరిగికొద్ది క్రమం తప్పకుండా చేసే ప్రక్రియ. పాత, చనిపోయిన ప్రోటీన్లు, ఇతర టాక్సిన్స్ ఎక్కువసేపు వేలాడుతూ మన శరీరాలను మూసుకుపోతాయి. రోజువారీ పనితీరును తగ్గిస్తాయి. ఇది వృద్ధాప్య ప్రక్రియను కూడా వేగవంతం చేస్తుంది. చిత్తవైకల్యంతో సహా ఇతర వయస్సు-సంబంధిత అనారోగ్యాలకు దారితీయవచ్చు. సెల్ పునరుద్ధరణ ప్రక్రియను ట్రిగ్గర్ చేయడానికి మేము ఉపయోగించే కొన్ని పద్ధతులు ఉన్నాయి. అత్యంత ప్రభావవంతమైన వాటిలో ఒకటి ఉపవాసం. ఉపవాసం మీ ఇన్సులిన్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది ఆటోఫాగి ప్రక్రియను నాటకీయంగా పెంచుతుంది.

8. ఉపవాసం వల్ల వాపు తగ్గుతుంది దీర్ఘకాలిక శోథ ఇప్పుడు చాలా వరకు దీర్ఘకాలిక వ్యాధులతో ముడిపడి ఉంది. ప్రపంచవ్యాప్తంగా 350 మిలియన్ల మంది ప్రజలు ఆర్థరైటిస్, బోలు ఎముకల వ్యాధి వంటి పరిస్థితులతో బాధపడుతున్నారు. చెడు ఆహారపు అలవాట్ల వల్ల ఉత్పత్తి అయ్యే మోనోసైట్‌లు అనే కణాలను మన శరీరంలో విడుదల చేయడం వల్ల వాపు వస్తుంది. ఉపవాసం మోనోసైట్‌లను స్లీప్ మోడ్‌లో ఉంచగలదని అధ్యయనాలు చూపించాయి. తినిపించిన స్థితిలో ఉన్న మోనోసైట్‌లు, ఉపవాస స్థితిలో ఉన్న మోనోసైట్‌ల కంటే చాలా ఎక్కువ తాపజనకమైనవి.

మీరు ఉపవాసం ఎలా ప్రారంభించాలి?

1. ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ తో ప్రారంభించండి ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ లో 16 గంటలు ఉపవాసం ఉండి, మిగతా 8 గంటల్లో 2 సార్లు తినడం. పగలు 12 గంటలకు భోజనం చేస్తే మళ్లీ రాత్రి 8 గంటలకు తినాలి. ఆ తర్వాత మరునటి రోజు 12 గంటల వరకు ఏమి తినకపోవడం వల్ల 16 గంటలు ఉపవాసం ఉన్నట్లు అవుతుంది. ఉపవాసానికి ముందు ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ చేయడం వల్ల ఆకలిని, శరీరాన్ని ఉపవాసానికి సిద్ధం చేయవచ్చు. ఆ తర్వాత పూర్తి స్థాయిలో ఉపవాసం ఉన్నప్పటికీ ఆకలి చేయడం, ఏదైనా తినాలని అనిపించడం లాంటి కోరికలను అదుపు చేయవచ్చు.

2. బ్లాక్ కాఫీ, గ్రీన్ టీ త్రాగాలి మీ ఉపవాస సమయంలో బ్లాక్ కాఫీ, గ్రీన్ టీ తాగడం మీ జీవక్రియను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది. బ్లాక్ కాఫీ, గ్రీన్ టీ ఎలాంటి కేలరీలు ఉండవు. కాబట్టి ఉపవాసం ఉన్న సమయంలో వాటిని నిరభ్యంతరంగా తీసుకోవచ్చు.

3. నీరు ఎక్కువగా త్రాగండి ఉపవాసం సమయంలో పీలైనంత హైడ్రేటెడ్ గా ఉండటానికి ప్రయత్నించాలి. ఆకలి వేస్తుంటే కార్బొనేటెడ్ నీటిని తాగడం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది.

4. వ్యాయామాన్ని తగ్గించవద్దు ఏమి తినలేము, వ్యాయామం చేయడానికి శక్తి లేదు అనే భావనలో ఉండవద్దు. ఉపవాసం ఉన్న సమయంలోనూ వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. కార్డియో చేయడం వల్ల కొవ్వు కరుగుతుందని చెబుతున్నారు.

రోజూ ఉదయం పరగడుపున తాగితే చాలు కిడ్నీ సమస్య స్థూలకాయం మటుమాయం

జీవనశైలి సరిగ్గా లేకపోవడం, చెడు ఆహారపు అలవాట్లతో ఆరోగ్యం ఎకిటిస్తుంటుంది. ఆరోగ్యాన్ని ఎప్పటికి సంరక్షించుకోవాలంటే..కొన్ని సులభమైన అలవాట్లు చేసుకుంటే చాలంటున్నారు.

ప్రతిరోజూ ఉదయం పరగడుపున నీళ్ల తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా చాలా ప్రయోజనాలున్నాయి. ఈ అలవాటును రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాలి. శరీరానికి నీరు చాలా అవసరం. ఎందుకంటే శరీరంలో 70 శాతం నీరే ఉంది. సరైన మోతాదులో నీళ్లు తాగకపోతే.. శరీరం సరిగా పనిచేయదు. అందుకే రోజు ప్రారంభాన్ని గ్లాను నీళ్లతో ప్రారంభించాలి. ఉదయం పరగడుపున నీళ్లు తాగడం వల్ల చాలా లాభాలున్నాయి.

బరువు తగ్గించడంలో ఉపయోగం : ఉదయం పరగడుపున నీళ్లు తాగడం వల్ల బరువు తగ్గుతారు. ప్రతిరోజూ ఉదయం వేళ పరగడుపున నీళ్లు తాగడం వల్ల శరీరం నుంచి విష పదార్థాలు బయటకు తొలగిపోతాయి. ఫలితంగా రక్తం శుభ్రమౌతుంది. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.

కిడ్నీ రాళ్లు ముప్పును తగ్గిస్తుంది : ఉదయం లేనిన వెంటనే పరగడుపున నీళ్లు తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య పోతుంది. కిడ్నీలో రాళ్ల సమస్యను తొలగించేందుకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నీళ్లు తాగుతుండాలి. యూరిన్ ఇన్‌ఫెక్షన్ వంటివి పూర్తిగా తొలగిపోతాయి.

చర్మానికి నిగారింపు : మీ చర్మానికి నిగారింపు రావాలన్నా.ఈ అలవాటే మంచి ప్రత్యామ్నాయం. రోజూ తగిన మోతాదులో నీళ్లు తాగడమే కాకుండా..ఉదయం పరగడుపున నీళ్లు తాగుతుంటే చర్మానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. నీళ్లు తాగడం వల్ల స్కిన్ సెల్స్ ఉత్పత్తి అవుతాయి. ముఖంపై ముడతలు పోతాయి.

ఈ సమస్యలు ఉన్నవారు శీతాకాలంలో జాగ్రత్తగా ఉండాలి

శీతాకాలంలో ఆస్తమా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. శ్వాసకి సంబంధించిన సమస్యలు వీరిని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఎందుకంటే కాలుష్యం రోజు రోజుకు పెరుగుతుండటంతో ఆస్తమా రోగులు రోజు రోజుకు పెరుగుతున్నారు. ఆస్తమా ఉన్నవారు ఊపిరితిత్తులను బలోపేతం చేయడానికి శ్వాస వ్యాయామాలు ప్రారంభించాలని నిపుణులు అంటున్నారు. కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రదేశాలకు వెళ్లడం మానుకోవాలని సూచిస్తున్నారు. ఉబ్బసం రోగులు అన్ని జాగ్రత్తలు పాటిస్తేనే శీతాకాలం నుంచి తప్పించుకోగలుగుతారని చెబుతున్నారు. దాదాపు ప్రపంచంలో 235 మిలియన్ల మంది ప్రజలు ఆస్తమాతో బాధపడుతున్నారని గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఈ వ్యాధి వృద్ధుల, పిల్లలలో ఎక్కువగా కనిపిస్తుంది. వాహనాల పొగ వల్ల వచ్చే కాలుష్యం కారణంగా ఏటా 40 లక్షల మంది చిన్నారులు ఆస్తమా బారిన పడుతున్నారని ఓ నివేదిక వెల్లడించింది. ఉబ్బసం అంతర్లీన కారణాలు పూర్తిగా అర్థం కాలేదు. కానీ జన్యుపరమైన కారకాలు కాకుండా, అలెర్జీల ఆవిర్భావం కారణంగా ఇది సంభవిస్తుంది.

ఆస్తమా అంటే

ఆస్తమా అనేది ఊపిరితిత్తుల వ్యాధి. ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది దిని కలిగిస్తుంది. శ్వాస గొట్టాలలో వాపు ఉంటుంది. దీని కారణంగా శ్వాస మార్గం ఇరుకుగా మారుతుంది. శ్వాసకోశ నంకుచితం కారణంగా రోగికి శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. శ్వాసలో ధ్వని, ఛాతీ బిగుతు, దగ్గు వంటి సమస్యలు మొదలవుతాయి. గాలిలో విపరీతమైన కాలుష్యం కారణంగా ఆస్తమా రోగులకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఊపిరాడకుండా దగ్గు ఉంటుంది.

ఆస్తమా నుంచి రక్షణ

ఆస్తమా రోగులు దుమ్ము, మట్టి లేదా బహిరంగ వాతావరణానికి దూరంగా ఉండాలి. ధూమపానం చేయకూడదు. అంతే కాకుండా చల్లని ప్రదేశాలు, శీతల పానీయాలకు దూరంగా ఉండాలి. ఆస్తమా వ్యాధిగ్రస్తులు బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించాలి. దుమ్ము, ధూళి మీకు శ్వాస తీసుకోవడం కష్టతరం చేస్తుంది ఆస్తమా అటాక్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే జాగ్రత్తగా ఉండాలి.

స్వామివారిని దర్శించుకున్న పీఎంజీ మూర్తి

సింహాచలం, (విశాఖ సమాచారమ్): సింహాచలం శ్రీ వరహాల లక్ష్మి నరసింహ స్వామిని సోమవారం ఆంధ్రప్రదేశ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డి.ఎస్.ఆర్.వి మూర్తి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభ ఆలింగనం తదుపరి దర్శనము అనంతరము వేద ఆశీర్వచనం చేయించి ఆలయ ఏఈఓ నరసింహారాజు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో కార్తిక మాసం నాలుగవ సోమవారం శివాలయాలు తెల్లవారుజాము నుండి భక్తులతో కిటకిట లాడాయి. పట్టణంలో శ్రీకాశీ విశ్వేశ్వర దేవస్థానం, శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ భోగ లింగేశ్వరస్వామి దేవస్థానంలో తెల్లవారుజాము నుండి భక్తులు స్వామి వారికి పాలాభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభాల వద్ద భక్తిశ్రద్ధలతో మహిళల దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

స్పందనకు 237 అర్జీలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాస్థాయి ప్రజా విజ్ఞాపనల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం స్పందన కార్యక్రమాన్ని సోమవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి.. బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, కెవిఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణితో కలిసి కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి విజ్ఞాపనలను స్వీకరించి ఆయా శాఖల ద్వారా నిర్దిష్ట గడువులో పరిష్కారానికి ??అధికారులకు ఆదేశాలిచ్చారు. ?కార్యక్రమంలో 237 అర్జీలను స్వీకరించారు. వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు,

ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పేదలందరికీ ఇళ్లు కింద ఇళ్ల మంజూరు, రెవెన్యూ సేవలు, సర్వే, సెటిల్మెంట్ తదితరాలపై అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా డీఆర్వో శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించి గడువులోపు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన కోటి తులసి పత్రి, కోటి కుంకుమ పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెంలో ఉన్న శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం లో ఈనెల 10న ప్రారంభమైన కోటి తులసి పత్రి, కోటి కుంకుమ పూజలు సోమవారంతో ఘనంగా పూర్తి అయ్యాయి. ఈ పూజలు ముగింపు సందర్భంగా అర్చక ఎగ్జామినర్ బంకుపల్లి సత్యనారాయణ, వెంపలా చంద్రశేఖర్ శర్మ ,అంపాలు గోపాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో యాగశాల లో ఉదయం పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, పసంత ఉత్సవం కార్యక్రమాలను ఘనంగా మధ్యాహ్నం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో3000 మంది భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.అంతకుం పది రోజులు శ్రీ లక్ష్మి నారాయణ లకు భక్తులు పూజ చేసిన తులసి పత్రిని మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు శారద నదికి వెళ్లి కోటి తులసి పత్రిని నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొడ్డేక సన్యాసినాయుడు ,కార్యదర్శి బుద్ధ రమణాజ , కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ ,అల్ల రామలక్ష్మినర్సింగరావు,పెంటకోట బాలకృష్ణ,పెంటకోట ఉమామహేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, శ్రీ గౌరీ గీతా మహిళా మండలి సభ్యులు, సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళసభ్యులు పాల్గొన్నారు.

సంక్షోభంలో వ్యవసాయ రంగం : కొణతాల ఆవేదన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలో చిక్కుకుందని తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు ఘాటుగా విమర్శించారు. వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి వివిధ తరగతుల ప్రజలు జీవన స్థితిగతులు కూడా దెబ్బతిన్నాయని ఆర్థిక ఇబ్బందులతో నతమతమవుతున్నారని వ్యవసాయ పెట్టుబడులు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని పండించిన పంటకు సరియైన ధరలు రావడంలేదని దీనికి తోడు ప్రభుత్వం ఎరువులు కరెంటు చార్జీలు విపరీతంగా పెంచేసారని కౌలు రైతులు పరిస్థితి దయనీయంగా ఉందని వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదని వ్యవసాయానికి అప్పులు తెచ్చిన పెట్టుబడికి వడ్డీలు పండించిన పంటకు రాబడి లేక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రధానంగా కౌలు రైతులకు ఇవ్వవలసిన సాగు ధ్రువీకరణ పత్రాలు జారీలో ఎదురవుతున్న ఇబ్బందులు రుణబకాయి రద్దు భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు జారీ అలాగే భూ యజమానితో సంబంధం లేకుండా ఈ క్రాపింగ్ చేయడం, దేవాలయ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సదుపాయాలు కల్పించడం ఎరువులు, పురుగుల మందుల ధరలు తగ్గించడం వంటివి చెయ్యాలని వెంకటరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతు భరోసాకు 65 లక్షల మంది ఉంటే జగన్ రెడ్డి ప్రభుత్వం 42.50 లక్షల మందికి ఇస్తున్నారని అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి(పీఎం కిసాన్) లబ్ధిదారుల్లో ఆంధ్రప్రదేశ్ లో లబ్ధిదారుల సంఖ్య 55.68 లక్షల నుండి 28.2 లక్షలకు తగ్గించారని ఈ మూడేళ్ల కాలంలో27.48 లక్షల మందిని తగ్గించారని ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని వెంకటరావు తెలిపారు. రైతుల కోసమే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వారికోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఊకదంపుడు ప్రకటనలకే పరిమితం చేస్తున్నారని క్షేత్రస్థాయిలో అటువంటి ప్రయత్నాలు ఎక్కడ కనబడలేదని రైతులను పూర్తిగా మోసం దగా చేస్తున్నారని కార్పొరేటర్ కు ఇచ్చిన రాయితీల్లో 10 శాతం కూడా రైతుకు ఆర్థిక సహాయం అందలేదని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. ఇకనైనా కళ్ళబళ్ళ కుయ్యి మాని రైతు సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలని రైతు ఆర్థికంగా స్థిరపడినప్పుడే దేశానికి మేలని రైతు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం కేంద్రం సుభిక్షంగా ఉంటుందని వెంకటరావు ఆశాభావం వ్యక్తపరిచారు.

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 74 వ వార్డు కోనవానిపాలెం కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ప్రహరీ నిర్మించుటకు 74 వ వార్డ్ కార్పొరేటర్ మరియు విశాఖ జిల్లా సోషల్ మీడియా కన్వినర్ తిప్పల వంశీరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆయన చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం చేపట్టారు.

ఎంతో కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ మా కోనవానిపాలెం గ్రామ ప్రజలు ఇంటి చుట్టూ ప్రహరీ లేక అనేకమైన ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం వేరగా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపాని స్థానికులు తెలిపారు.

ఈ సందర్భంగా వార్డ్ కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ వార్డులో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ రోడ్లు కాలువలు వాటర్ పైప్ లైన్లు కమ్యూనిటీ హాల్స్ ఆరోగ్య కేంద్రాలు స్కూల్స్ లైట్స్ మరియు అనారోగ్యంతో ఉన్న ఎంతోమంది పేదవారికి సాయం చేస్తూ ఆలయ నిర్మాణాలకు కూడా సాయం చేస్తూ నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారం చేయడమే తమ ధ్యేయమన్నారు. వార్డులో ఏ విధమైన సమస్యలున్నా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనవానిపాలెం గ్రామ పెద్దలు కోన అప్పలనాయుడు, కోన నరసింహులు,కోన నాయుడు, కోన అప్పలనాయుడు,కోన రాజు, అప్పారావు,సోము నాయుడు,అప్పలస్వామి. పెంటయ్య స్థానిక యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికాసానికి చెస్ ఎంతో దోహదపడుతుంది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ కొణతాల సుబ్రహ్మణ్యం అప్పల నరసమ్మ ట్రస్ట్ సహకారంతో విశాఖ జిల్లా చెస్ అసోసియేషన్ , బాపట్ల చెస్ అకాడమి నిర్వాహకులు మల్లికార్జున ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా పాఠశాలల వ్యక్తిగత చెస్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని స్థానిక ఆదినారాయణ మహిళ కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ ప్రారంభించారు. అనకాపల్లి ఏడి స్కూల్ నందు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో క్రీడాకారులను తయారు చేయడానికి ముందుకు వచ్చినందుకు తల్లిదండ్రులకు ముందుగా అభినందనలు తెలియపరుస్తూ, వ్యక్తిగత ఎకానం, మానసిక వికాసాన్ని పెంపొందించుకోవడానికి చెస్ క్రీడ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు ఇలాంటి పోటీలు నిర్వహించడానికి ఎప్పుడైనా మేము సిద్ధంగా ఉంటామని క్రీడాకారులను తయారుచేసి ముందుకు తీసుకెళ్లే మీ సంస్థకు మా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే ఎస్ వి సత్యనారాయణ, (పైసా మాస్టర్) , ఏడీ పాఠశాల హెడ్మాస్టర్ గొల్లపూడి లక్ష్మి , ఆల్ చెస్ విశాఖపట్నం జిల్లా ఆసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ బాబూరావు ,ఈ పోటీలు నిర్వాహకులు జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున రావు కార్యదర్శి మణికంఠ గారు, రవి గారు జిల్లా కోశాధికారి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి సుమారుగా 150 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాలుపంచుకున్నారు నిర్వాహకులు మల్లికార్జున రావు తెలియజేశారు.

ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ 'గోల్డ్ లోన్ మేళా బంపర్ ధమాకా ఆఫర్లు'

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలోని అతిపెద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటైన ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ నవంబర్ 15వ తేదీ నుంచి డిసెంబర్ 31, 2022 వరకు కస్టమర్లందరికీ 'గోల్డ్ లోన్ మేళా బంపర్ ధమాకా'లో గోల్డ్ లోన్‌పై అద్భుతమైన ఆఫర్‌లను ప్రారంభించినట్లు ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్స్ బిజినెస్ హెడ్ సొరభ్ కుమార్ తెలిపారు. భారతదేశంలోని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ 2400 పైగా బ్రాంచ్‌ల నుంచి గోల్డ్ లోన్ తీసుకునే ప్రతి కస్టమర్‌కు లగ్జరీ కార్, బైక్‌లు, స్మార్ట్‌ఫోన్ హామీ ఇవ్వబడిన బహుమతులు గెలుచుకునే అవకాశం ఉందన్నారు. "గోల్డ్ లోన్ మేళ బంపర్ ధమాకా" ప్రారంభోత్సవం సందర్భంగా ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్ చాలా ఎక్కువ కస్టమర్ లాయల్టీతో భారతదేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన గోల్డ్ లోన్ బ్రాండ్‌లలో ఒకటిగా ఉందన్నారు.

భారతదేశంలోని 1200 పైగా నగరాల్లోని బ్రాంచ్‌లలోకి వెళ్లి, ఆఫర్‌ను ఉత్తమంగా ఉపయోగించుకోవాలని గోల్డ్ లోన్ కస్టమర్‌లందరినీ అభ్యర్థిస్తున్నామని తెలిపారు. ఆకర్షణీయమైన బహుమతులతో పాటు ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ త్వరిత ప్రాసెసింగ్, గరిష్ట లోన్ విలువ, సులభమైన డిజిటల్ చెల్లింపు ఎంపికల నిబద్ధతతో నెలకు అత్యంత ఆకర్షణీయమైన వడ్డీ రేట్లలో బంగారు రుణాన్ని అందిస్తుందన్నారు.

ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ నిర్వహణలో దాదాపు రూ. 55,000 కోట్ల రుణ ఆస్తులతో భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రిటైల్-కేంద్రీకృత ఫైనాన్స్ కంపెనీలలో ఒకటన్నారు. తక్కువ ఖర్చుతో ఎటువంటి హిడెన్ ఛార్జీలు లేకుండా రుణాలను అందిస్తోందన్నారు.

ఆకాష్ బైజూస్ నేషనల్ స్కాలర్‌షిప్ పరీక్ష, ANTHE 2022 కోసం నెల్లూరు నగరం నుంచి 4039 విద్యార్థులు హాజరయ్యారు

నెల్లూరు, (విశాఖ సమాచారమ్): టెస్ట్ ప్రిపరేటరీ సేవలలో జాతీయ అగ్రగామి సంస్థ ఆకాష్ బైజూస్, తమ ప్రతిష్ఠాత్మక వార్షిక స్కాలర్‌షిప్ పరీక్ష ఆకాష్ నేషనల్ హంట్ ఎగ్జామ్ (ANTHE)2022 పదమూడవ ఎడిషన్ కోసం %అవక్రి-శ్రీతిథివ% నగరం నుంచి అత్యధికంగా 4039 విద్యార్థులు పాల్గొన్నారు. 2010లో ANTHE ప్రారంభించిన తరువాత ఇది అత్యధికం.

ANTHE 2022 ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 05 నుంచి 13, 2022 వరకూ మరియు ఆఫ్‌లైన్ విధానంలో నవంబర్ 06 నుంచి 13 వరకూ దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో నిర్వహించనున్నారు.

గత ఎడిషన్ ANTHE లాగానే ఏభిన్న గ్రేడ్‌ల నుంచి బదుగురు విజేతలకు ఉచితంగా నాసాను తమ తల్లిదండ్రులలో ఒకరి తోడుగా సందర్శించే అవకాశం కలుగుతుంది. అత్యున్నత ర్యాంక్ సాధించిన విద్యార్థులు 2 లక్షల రూపాయల నగదు బహుమతి సైతం పొందేందుకు అర్హులు. ఈ పరీక్ష 90 మార్కులకు జరుగుతుంది. దీనిలో 35 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. ఇవి విద్యార్థుల గ్రేడ్, వారి ఆసక్తికి అనుగుణంగా ఉంటాయి. ఏదవ తరగతి 9వ తరగతి విద్యార్థులకు ఈ ప్రశ్నలు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథమెటిక్స్ మరియు మెంటల్ ఎబిలిటీలో ఉంటాయి. పదవ తరగతి విద్యార్థులు మరీ ముఖ్యంగా వైద్య విద్య సభ్యసించాలనుకునే విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మెంటల్ ఎబిలిటీలో పరీక్ష ఉంటుంది. ఇంజినీరింగ్ చదవాలనుకునే పదవ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, మెంటల్ ఎబిలిటీలో పరీక్షలు ఉంటాయి. అదే రీతిలో, పదకొండు మరియు పన్నెండవ తరగతి విద్యార్థులు మరీ ముఖ్యంగా నీట్ లక్ష్యంగా చేసుకున్న వారికి ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీలో పరీక్షలు ఉండగా, ఇంజినీరింగ్ లక్ష్యంగా చేసుకున్న వారికి ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్‌లో ప్రశ్నలు ఉంటాయి.

భారతీయ రసాయన శాస్త్రవేత్త అసీమా ఛటర్జీ వర్ధంతి (నవంబరు 22)

భారతీయ రసాయన శాస్త్రవేత్త అసీమా ఛటర్జీ . ఈమె ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఫైటోమెడిసిన్ రంగాలలో అమూల్యమైన కృషిచేశారు. ఈమె నిర్వహించిన పరిశోధనలలో వింకా ఆల్కలాయిడ్లు, మలేరియా, ఎపిలెప్సీ వంటి వ్యాధులకు చెందిన మందులు ముఖ్యమైనవి. ఈమె భారతదేశానికి చెందిన వైద్య సంబంధమైన మొక్కలు గురించి ఒక పుస్తకాన్ని రచించారు.

అసీమా ఛటర్జీ 1917 సెప్టెంబరు 23 తేదీన బెంగాల్లో జన్మించారు. ఆమె తండ్రి పేరు ఇంద్ర నారాయణ ముఖర్జీ. కలకత్తా యూనివర్సిటీ నుండి డి.ఎస్.సి. పట్టా పొంది (1944), అమెరికా వెళ్ళి యూనివర్సిటీ ఆఫ్ విస్కన్‌సిన్ లో పరిశోధనలు (1947-48) నిర్వహించారు. పుట్టిన దగ్గరినుండి జీవితాంతం కలకత్తా లోనే గడిపారు. ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం కలకత్తా విశ్వవిద్యాలయానికి చెందిన స్కాటిష్ చర్చి కళాశాల నుండి1936లో రసాయనశాస్త్రంలో పట్టా పొందారు. 1938 లో ఆమె "ఆర్గానిక్ కెమిస్ట్రీ"లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఈమె కలకత్తా విశ్వవిద్యాలయంలో డాక్టరల్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. ఈమె సంక్లిష్ట కర్బన రసాయన శాస్త్రంలో వృక్ష ఉత్పత్తుల గూర్చి పరిశోధనలు చేశారు. ఈమె ప్రపుల్ల చంద్ర రే, ప్రొఫెసర్ ఎస్.ఎన్.బోస్ గారి అధ్వర్యంలో పరిశోధనలు చేశారు. ఈమె 1940 లో కలకత్తా యూని వర్సిటీ యొక్క "లేడీ బ్రబోర్నే కాలేజ్"లో చేరి రసాయన శాస్త్ర విభాగానికి అధిపతిగా ఉన్నారు. 1944 లో ఇండియా విశ్వవిద్యాలయంలో శాస్త్రీయ విజ్ఞానంలో డాక్టరేట్ పొందిన మొదటి మహిళగా నిలిచారు. 1954 లో అసీమా చటర్జీ కలకత్తా యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా కెమిస్ట్రీ విభాగంలో చేరారు. 1962 లో కలకత్తా విశ్వవిద్యాలయంలో గౌరవ ప్రొఫెసర్ గా పనిచేసారు.

ఈమె నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియా, నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ మొదలైన సంస్థలలో పరిశోధనలు నిర్వహించారు. కలకత్తా యూనివర్సిటీలో కెమిస్ట్రీ ప్రొఫెసర్ గా, ఫ్యూర్ మెమిస్ట్రీ ప్రొఫెసర్ గా పలు పదవులు నిర్వహించారు. రాజ్యసభ సభ్యురాలుగా (1982 - 90) ఉన్నారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ కు అధ్యక్షురాలిగా (1975) ఉన్నారు.

ప్రొఫెసర్ అసీమా గారు భారతీయ ఔషధ మొక్కల నుంచి అల్కలాయిడ్స్, పాలీ ఫినోలిక్స్, టెర్పినోయిడ్స్, కొమరిన్స్ మొదలైన సహజ ఉత్పత్తులను పరిశోధించడంలో విశేష కృషి చేశారు.. Saral Madhyamain Rasayana (3 సంపుటములు), Bharater Banushadi మొదలైన గ్రంథ రచనలు చేశారు. 240 కి పైగా పరిశోధన పత్రాలను వెలువరించారు. "జర్న ఆఫ్ ది ఇండియన్ కెమికల్ సొసైటీ"కి సంపాదకులుగా ఉన్నారు. అమెరికా లోని సిగ్మా XI సంస్థకు గౌరవ సలహాదారుగా ఉన్నారు.

కలకత్తా యూనివర్సిటీ వారి నాగార్జున ప్రైజ్, గోల్డ్ మెడల్ (1940)

ప్రేమ్‌చంద్ రాయల్ స్కాలర్ ఆఫ్ కలకత్తా యూనివర్సిటీ.

యూనివర్సిటీ కలకత్తా నుండి సైన్స్ లో డాక్టరేట్ చేసిన మొదటి మహిళ (1944)

1962-1982 మధ్య ఆమె ఖైరా ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ. ఇది యూనివర్సిటీ ఆఫ్ కలకత్తాకు చెందిన అత్యంత గౌరవ పదవి

1960: న్యూఢిల్లీ లోని ఇండియన్ నేషనల్ అకాడమీ యొక్క ఫెలోగా ఎంపిక .

1961 : శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు (రసాయన శాస్త్రం), ఈ అవార్డును పొందిన మొదటి మహిళ

1975 : పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు అందుకొన్న మొదటి మహిళా శాస్త్రవేత్త ఈమె.

1981 : భువన్ మోహన్ దాస్ గోల్డ్ మెడల్ లభించింది.

1985 : సర్ సి.వి.రామన్ అవార్డు అందుకున్నారు.

1989 : సర్ ఆనుతోష్ ముఖర్జీ మెమోరియల్ గోల్డ్ మెడల్ పొందారు

1954 : శిశిర్ కుమార్ మిత్రా పురస్కారం అందుకున్నారు.

1982 - 1990 : రాజ్యసభ సభ్యులు గా చేశారు.

అసీమా ఛటర్జీకి గూగుల్ సంస్థ అరుదైన గౌరవాన్నిచ్చింది. ఆమె 100వ జయంతి సందర్భంగా 2017 సెప్టెంబరు 23న గూగుల్ డూడుల్ (గూగుల్ వెబ్‌సైట్ హోంపేజ్‌లో వచ్చే లోగో) గా గూగుల్ హోం పుటలో ప్రచురించింది.

ఈమె 22 నవంబర్ 2016 న చనిపోయారు.

డా జొన్నలగడ్డ ప్రమోద్ కుమార్
949033108.

నగరంలో ర్యాలీ నిర్వహించిన రఘు ఫార్మసీ విద్యార్థులు

వ్యాక్సిన్ల అభివృద్ధి లో ఫార్మాసిస్టులు పాత్ర కీలకం
రఘు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీప్ పండా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 61వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని రఘు ఫార్మసీ కళాశాల విద్యార్థులు నగరంలో ఫార్మా ర్యాలీ నిర్వహించారు. రామ్ నగర్ లోని రఘు ఎడ్యుకేషనల్ సొసైటీ వద్ద ర్యాలిని రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదింది రఘు ప్రారంభించారు. అక్కడ నుంచి ర్యాలీ జీవిఎంసీ ప్రధానకార్యాలయం మెయిన్ గేట్ మీదుగా సెంట్రల్ పార్కు, ఎల్. ఐ. సి బిల్డింగ్ మీదగా తిరిగి జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా రఘు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ పండా మాట్లాడుతూ ఇండియన్ ఫార్మాక్యూటికల్ అసోసియేషన్ మార్గదర్శకాల ప్రకారం, ప్రతి ఏటా నవంబర్ మూడో వారంలో నేషనల్ ఫార్మసీ వీక్ జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ ఏడాది "ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్-ఇండియా" థీమ్‌ను ప్రకటించారన్నారు . కళాశాలలో ఈ నెల 21 నుంచి వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు .

ఆరోగ్య మెరుగుదలలో మందులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయిని .ఆ మందులను తయారు చేసేది ఫార్మాసిస్టులు అని పేర్కొన్నారు. వైద్య బృందంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు .చికిత్స ఉత్పత్తులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా రోగులకు ఆరోగ్య సేవలను మెరుగు పరచడం ఔషధ నిపుణుల ప్రాథమిక లక్ష్యం అని పేర్కొన్నారు. ఔషధాల వాడకాన్ని మెరుగు పరచ , రోగుల భద్రతను నిర్ధారించే మరియు పరిరక్షించేందుకు ఫార్మాసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు .ప్రపంచ వ్యాప్తంగా కనీసం 2.6 మిలియన్ ఫార్మసిస్టులు వున్నారని తెలిపారు మందులు, వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడం ద్వారా ఔషధ శాస్త్రవేత్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవలు అమోఘం అని కొనియాడారు. ఫార్మసీ వీక్ వేడుకల దృష్ట్యా, తాము మందుల వాడకం గురించి ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ర్యాలీ చేసినట్లు తెలిపారు ప్రజల్లో చైతన్యం తెచ్చే లక్ష్యంతో అధ్యాపకులు, 250 మంది విద్యార్థిని విద్యార్థులు ప్లకార్డులు, పోస్టర్లు, బ్యానర్లు ప్రదర్శిస్తూ ర్యాలీలో పాల్గొని కరపత్రాలను పంపిణీ చేసారన్నారు. డాక్టర్ పర్యవేక్షణలో ట్రిప్టిచ్టన్ మందులను ఉపయోగించడం వాటి ప్రాముఖ్యత, ఔషధాల మోతాదుపై సలహాలను అందించడంలో ఫార్మసిస్ట్ పాత్ర, రోగులకు సలహా ఇచ్చే మందుల సరైన నిల్వను నిర్ధారించడం వంటి అంశాలను ఆయన వివరించారు కార్యక్రమంలో ఫార్మసీ కాలేజ్ సీనియర్ లెక్చరర్స్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ రమణమ్మ, శిరిష పండా,పూర్ణ, డాక్టర్ పద్మజా, డాక్టర్ రమాదేవి, అనిత, శైలెజ, కె లలితా శ్రీ, బాలకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సాపురంలో రూ.332 కోట్లతో ఫిషరీస్ యూనివర్సిటీకి శంకుస్థాపన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై. ఎస్ .జగన్ మోహన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. సుమారు రూ.3300 కోట్లతో వివిధ పనులకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు , శంఖుస్థాపనలు చేశారు . దీనిలో భాగంగా రూ.332 కోట్లతో నర్సాపురంలో నిర్మించబోవు ఫిషరీస్ యూనివర్సిటీ కి ముఖ్యమంత్రి శంఖుస్థాపన గావించారు . కాగా రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనగా , జిల్లాలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున , ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొని ముఖ్యమంత్రి ప్రత్యక్ష కార్యక్రమాన్ని వీక్షించారు.

అనంతరం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన , ఫిష్ ఆంధ్రా పథకం ద్వారా ఆక్వా కాంప్లెక్స్, జగదాంబ ప్రాంతాల్లో ఫిష్ కియాస్క్ ఏర్పాటుకు లబ్ధి పొందిన అర్జుల్ల దేవుడమ్మ , బీ. వెంకటేశ్వరరావు లకు అనుమతి పత్రాలు జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే తో కలిసి అందజేశారు.

అంతకు ముందుగా ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా జిల్లా మత్స్యశాఖ, ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా మత్స్య పరి రక్షణ పేరుతో ఉప్పాడ నుండి మంగమారిపేట వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు .

ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ టీ . సుమలత , విభిన్న మత్స్య సంఘ నాయకులు వీ . జానకి రాము , వీరాజు , కొండబాబు , లక్ష్మణరావు ,కోఆపరేటివ్ సొసైటీ టీ . గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వినూత్నంగా శివనామ స్మరణతో శివపూజలు

గాజువాక, (విశాఖ సమాచారమ్): నిత్యం వ్యాయామం చేసే వస్తువులే ఆ మహాదేవుని ప్రతిరూపంగా మారితే..! సాక్షాత్తు పరమశివుడే వ్యాయామశాలకు వలసవస్తే..! ముల్లోకాలు పరవశమవటం ఏమో కానీ ఆ అద్భుత ఘట్టాన్ని చూసినవారంతా హరహర మహాదేవా అంటూ మొక్కాల్సిందే..శివనామస్మరణతో తన్మయత్వం పొందాల్సిందే. అచ్చం అలాంటి అద్భుత ఘట్టానికి గాజువాక ప్రాంతం వేదికయ్యింది. పరమపుణ్య కార్తీకమాసంలోని ఆఖరి సోమవారంతరు శుభాన్ని కలిగించే మంగళకరమైన శివలింగ స్వరూపాన్ని తాము వినియోగించే వ్యాయామసామాగ్రితో రూపకల్పన చేసి శివయ్యపై తమ భక్తిని చాటుకున్నారు గాజువాక నాలియపాలెంలోని రామ్స్ ఫిట్నెస్ జిమ్ నిర్వాహకులు. తమలోని భక్తిభావానికి వినూత్న ఆలోచనలను జోడించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిమ్ యజమాని కె షణ్ముఖ రామ్ ప్రసాద్,కోచ్ బర్ర రవికుమార్ లు మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా నెల రోజులపాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకుంటామని అయితే ఈ ఆఖరి సోమవారం నిర్వహించే పూజలు సాధారణం కంటే బిన్నంగా ఉండాలనే ఆలోచనతో జిమ్ సామాగ్రితోనే శివలింగాన్ని ఏర్పాటు చేశామన్నారు. మనిషి మనుగడకు ఉపయోగపడే ప్రతీ వస్తువునూ పూజించాలనే సనాతన భారతీయ సంస్కృతి ఆదారంగానే తమ ఆరోగ్య పరిరక్షణకు నిత్యం ఉపయోగించే వ్యాయామసామగ్రిని వినియోగించడం ద్వారా శివలింగాకారంతో పాటుగా వ్యాయామసామగ్రిని కూడా పూజించవచ్చనే ఆలోచనతో ఈ వినూత్న ప్రయత్నం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్స్ ఫిట్నెస్ జిమ్ కోచ్ సోమేశ్, సభ్యులు శ్రీకాంత్, సాయి, సత్య, బాను, రామకృష్ణ, కుమార్, సాగర్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

జివిఎంసిలో "స్పందన"కు 59 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "స్పందన" కార్యక్రమంను జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు నిర్వహించారు.

"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 59 ఫిర్యాదులు:

"స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 11, మూడవ జోనుకు 9, నాలుగవ జోనుకు 6, అయిదవ జోనుకు 9, ఆరవ జోనుకు 10, ఏడవ జోనుకు 1, ఎనిమిదవ జోనుకు 7, మెయిన్ ఆఫీసునకు 6, మొత్తము 59 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా, అక్కౌంట్స్ %0% హార్టికల్చర్ విభాగానికి 3, రెవెన్యూకు 7, ప్రజారోగ్యానికి 2, టౌన్ ప్లానింగ్ కు 31, ఇంజినీరింగ్ కు 10, యుసిడికి 6 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ వి రమణి, డాక్టర్ వి. సన్యాసి రావు, జె. శ్రీనివాస రావు , ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళికాధికారి సురేష్, జె.డి.(అమృత్) విజయ భారతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎన్.ఎల్ శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, సెక్రెటరి పి. నల్లనయ్య, ఎడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, రీజనల్ హైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, డిజిఓ శ్రీనివాస్, ఎఫ్.ఐ %0% ఎ.ఓ మల్లికార్జున, డిపిఓలు ఫణీరాం, చంద్రిక, పర్యవేక్షక ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వరుని దర్శించుకున్న ఎంవీఆర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాశి తర్వాత రెండో కాశిగా పేరుగాంచిన చోడవరం నియోజకవర్గం చోడవరం మండలం ముదుర్తి గ్రామంలో వెలిసిన 500 సంవత్సరాల చరిత్ర గల సంగమేశ్వర దేవాలయం కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు .అందులో భాగంగా ముద్దుర్తి, గ్రామం సర్పంచ్ కడిమి లక్ష్మి వెంకట్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు,నీ ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు ఆ గ్రామంలో బైక్ ర్యాలీతో భారీ ఎత్తున బాణసంచా వెలిగించి స్వాగతం పలికారు. ముందుగా వెంకటేశ్వరరావు సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సర్పంచ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తుల సమక్షంలో ముత్యాల వెంకటేశ్వరరావుకు వారి తనయుడు ముత్యాల సతీష్ కు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యులు, మహిళలు, ఎంవిఆర్ అభిమానులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్లకు బకాయిలు తక్షణమే చెల్లించాలి

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): ఏజెన్సీ 11 మండలాల్లో గల పలు పాఠశాలలో వసతిగృహ నిర్వాహకులుగా ఉన్న వార్డెన్లకు సుమారుగా ఆరు నెలల నుంచి బిల్లులు మంజూరు కాకపోవడంతో వసతి గృహ నిర్వహణ భారమౌతుందని, హాస్టల్ నిర్వహణకు వార్డెన్లు అప్పుల పాలవుతున్నారని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బొనంగి చిన్నయ్య పడాల్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని పలు పంచాయతీ పరిధి గ్రామాలలో డిసెంబర్ 20, 21న సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదంకై ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లాలోని 11 మండలాలలో ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు వసతి గృహ నిర్వహణలో పెట్టిన ఖర్చులకు బిల్లులు రాక హాస్టల్ వార్డెన్లు అప్పుల పాలు అవుతున్నారని తక్షణమే ఆరు నెలలుగ బకాయి పడ్డ బిల్లులను చెల్లించాలని చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. అనంతరం డిసెంబర్ 20 21న సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాంగి ధనుంజయ, ఆశ వర్కరు సూర్యా పాత్రో ధనలక్ష్మి, చిన్నమ్మి తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో చిన్నారి జాహ్నవికి విశ్వగురు పురస్కారం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారి జాహ్నవికి అంతర్జాతీయ విశ్వగురు పురస్కారం లభించింది. హైదరాబాద్ భారతీయ విద్యాభవన్ కూకట్ పల్లిలో సోమవారం జరిగిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారి కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు సుందరపల్లి గోపాలకృష్ణ మనుమరాలు, అల్లుడు కాజా వెంకటేష్ కమల దంపతుల కుమార్తె చిరంజీవి కాజా జాహ్నవి (6) చిత్రలేఖనం విభాగంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్ వారిచే విశ్వగురు వరల్డ్ రికార్డ్ సిజిఓ సత్యవోలు రాంబాబు ప్రముఖ సింగర్ ఆధ్యాత్మికవేత్త భగవద్గీత ఫౌండేషన్ చైర్మన్ యల్ వి గంగాధరశాస్త్రి , నంది అవార్డ్ గ్రహీత ప్రముఖ హీరో నిర్మాత రాంకీ ,తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస గుప్తచక్ర కనక్షన్స్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ డి కోదేశ్వరరావు , తెలంగాణ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్ మరియు ఈనాడు కాలమిస్ట్ ఏ కృష్ణపెదేసు చేతుల మీదుగా పురస్కార ప్రదానం జరిగింది. ఈకార్యక్రమంలో వివిధ విభాగాలలో నిష్ణాతులైన అనేకమంది చిన్నారులకు అవార్డ్ ప్రదానం చేయడం జరిగింది. అవార్డ్ ప్రదానం చేసిన విశ్వగురు సంస్థ సి ఇ ఓ రాంబాబు,జ్యూరీ మెంబర్లకు బిసి నాయకులు మరియు ధన్యంతరి నాయిబ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి వి వి యస్ గోపాలకృష్ణ ధన్యవాదములు తెలియజేశారు.ధన్యంతరి నాయి బ్రాహ్మణ సమాఖ్య జిల్లా కార్యదర్శి కొమ్మన తాతారావు ధన్యవాదములు తెలియజేశారు ఈ అవార్డులు తీసుకున్న చిన్నారుల అందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు.

ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరువ చేయడమే గడపగడపకు మన ప్రభుత్వ లక్ష్యం



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరువ అవుతుంద, లేద అని తెలుసుకోవడంతో పాటు గ్రామాల అభివృద్ధి కి కృషి చేయడమే గడపగడపకు మన ప్రభుత్వము లక్ష్యమని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని చౌడుపల్లి పంచాయతీ లో సోమవారం ఆ పంచాయతీ సర్పంచ్ గెమ్మెల లలిత, ఎంపీటీసీ సభ్యురాలు లువ్వాలు మీనా కుమారి ల ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమెకు మంగళహారతులు, గిరిజన సాంప్రదాయ దింసా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పంచాయతీలోని ఉడుల బయలు, చెరువిధి, కొత్త వీధి, చిన్న కొత్తూరు, చాయిగెడ్డ కొత్తూరు, చవటపాడు తదితర గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలసి వైకాపా ప్రభుత్వం అందిస్తున్న, ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను గడపగడపలో ఆమె వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాల ఆలోచన, పనితీరుకు భిన్నంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా వైకాపా ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే గాక అవి అందుతున్న తీరును గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా తెలుసుకునే బృహత్తర కార్యక్రమం చేపట్టడం ప్రజా సంక్షేమంపై వైకాపా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. అందులో భాగంగానే గడపగడపకు మూడున్నర ఏళ్ల వైకాపా పరిపాలనను నేడు ప్రజల ముందు ఉంచే ప్రయత్నంలో భాగమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను గడపగడపలో వివరించడమే గాక వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేయడమే ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందులో భాగంగా ప్రతి సచివాలయ పరిధి గ్రామాల అభివృద్ధికి 20 లక్షల రూపాయల చొప్పున నిధులు కేటాయించడం జరుగుతుందని ఆ నిధులలో పంచాయితీలోని ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఖర్చు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత, జడ్పిటిసి సభ్యుడు పాంగిబాల బాలయ్య, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, స్వర్ణభారత్ డైరెక్టర్ షేక్ మీరా, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, స్థానిక ఎంపీటీసీ సభ్యురాళ్ళు దారం లక్ష్మి, చిందాడ జయలక్ష్మి, తహసీల్దార్ ఎల్ వి ఎస్ ప్రసాద్, యంపిడిఓ రమేష్, ఐసిడిఎస్ ఇన్చార్జి సిడిపిఓ రమ్య, ఎంఈఓ వనసల ప్రసాద్, వివిధ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, అధిక సంఖ్యలో పంచాయతీలోని ప్రజలు పాల్గొన్నారు.

వ్రత మండపాల నిర్మాణానికి ఎంపీచే స్థల పరిశీలన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లాలో ప్రసిద్ధి చెందిన స్థానిక సుంకర మెట్ట వద్ద వేంచేసియు అన్న శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయాన్ని పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ, డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగాభక్తుల సౌకర్యం కొరకు సత్యదేవుని సామూహిక వ్రతాలు , వివాహాలు అలాగే సూర్య నమస్కారము చేసుకునే భక్తులకు ఆసన మందపాలు నిర్మించుటకుగాను ఆలయ ప్రాంగణంలో గల స్థలాన్ని పరిశీలించారు. రాష్ట్ర పరిశ్రమల , పెట్టుబడుల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ , మాజీ మంత్రివాడి వీరభద్ర రావు ఎండోమెంట్ అధికారులతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేసి, తన ఎంపీ నిధులు వివిధ శాఖల ద్వారా నిధులు సేకరించి మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే దిశగా ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విష్ణు సహస్రనామం చేసిన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం ఎంపీ దంపతులు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.